తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్

శుక్రవారం

07 ఆగస్టు 2026


## సమస్యల వలయంలో పీఎం శ్రీ పాఠశాల

- కనీస వసతులు లేక విద్యార్థుల అవస్థలు







**మఖ్తల్, ఆగస్టు 06 (జనంసాక్షి):** మఖ్తల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పీఎం శ్రీ ఉన్నత పాఠశాల సమస్యల నిలయంగా మారిందని ఏబీవీపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఈ ప్రాచీన పాఠశాలను ప్రస్తుతం అనేక రకాల సమస్యలు వెంటాడుతున్నాయని తెలిపారు. పాఠశాలను ఏబీవీపీ నాయకులు సందర్శించి, అక్కడి విద్యార్థులు ఎదుర్కొంటున్న పరిస్థితులను ఆరా తీశారు. అనంతరం సమస్యలపై పాఠశాల ప్రధానోపాధ్యాయులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోనే అత్యధిక సమస్యలు ఉన్న పాఠశాలగా ఇది తయారైందని మండిపడ్డారు. గతంలో మండల విద్యాధికారికి, ప్రిన్సిపాల్‌కు విన్నవించినా సమస్యలు పరిష్కరించక పోవడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు. దీంతో విద్యార్థులు బహిరంగంగా వెళ్లాల్సి రావడం, స్థానిక కాలనీవాసుల





నుండి దూషణలు ఎదుర్కోవడం జరుగుతోంది. బాలికలకు కూడా సరిపడా మరుగుదొడ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ప్రహరీ గోడ కూలిపోవడంతో లోపలికి పందులు, కుక్కలు వస్తున్నాయని, దీనివల్ల విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతింటోందని తెలిపారు. రాత్రి వేళల్లో అకతాయిలు పాఠశాలలో చొరబడి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

విద్యార్థుల సంఖ్యకు తగినట్లు తరగతి గదులు లేక, అదనపు తరగతి గదుల నిర్మాణాలు పూర్తికాక విద్యార్థులు చెట్ల కింద, పూర్తికాని భవనాల్లో బెంచీలు లేక నేలపై కూర్చొని చదువుకుంటున్నారు. ఉన్న గదుల్లోనూ లైట్లు, ఫ్యాన్లు, బెంచీలు లేవని స్పష్టం చేశారు. పాఠశాలలో వెంటనే హిందీ టీచర్‌తో పాటు ఖాళీగా ఉన్న అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులను తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వినయ్ కుమార్, నవీన్, రాకేష్, ప్రణీత్, పవన్, శివ, విజయ్, నిఖిల్, సందీప్, శ్రీరామ్, రాఘవేంద్ర, రవి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## కేసుల పరిష్కారంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకం

- డిఐజి ఎల్ఎస్ చౌహాన్



**వడ్డేపల్లి, ఆగస్టు 6 (జనంసాక్షి):** శాంతినగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిఐజి వడ్డేపల్లి.... కేసుల పరిష్కారంలో నేరగాళ్లను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం చాలా కీలకమైందని జోగులాంబ జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ అన్నారు. గురువారం గద్వాల జిల్లాలోని శాంతినగర్ పోలీస్ స్టేషన్ను వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి శ్రీనివాసరావు, శాంతినగర్ సర్కిల్ సిఐ శంకర్, ఎస్సై నాగ శేఖర్ రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు ఈ సందర్భంగా శాంతి నగర్ పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ అనగానే కేసుల నిర్వహణ మాత్రమే కాదని పచ్చని చెట్లు పరిశుభ్రమైన పరిసరాలు ఆహ్లాద కరమైన వాతావరణముతో విధులు నిర్వహించాలని అన్నారు రౌడీషీటర్ల పై నిత్యం పర్యవేక్షణ ఉండాలని ఆస్తి సంబంధిత నేరాలు జరిగే ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటూ నేరాలను అదుపు చేయడంతో పాటు కేసుల పురోగతిని సాధించాలని దానికోసం సిబ్బంది నిరంతరం కొత్త విషయాలు తెలుసుకుంటూ ఉండాలని అన్నారు 112 కు వచ్చే ప్రతి కాల్ స్పందించాలని ప్రతి బాధితుడికి న్యాయం చేసేలాగా కృషి చేయాలని అన్నారు వచ్చే ప్రతి ఫిర్యాదు పై సమగ్రమైన విచారణ చేపట్టాలని బాధితులకు న్యాయం జరిగే విధంగా దర్యాప్తును వేగవంతం చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు సమాజంలో జరిగే ప్రతి అంశంపై పోలీసులకు సమాచారం రావడంతో పాటు వీలైనంత వేగంగా అక్కడికి చేరుకొని బాధితులకు న్యాయం చేస్తూ శాంతి భద్రతలను పరిరక్షించాలని సూచించారు.



## ఉచిత లాంగ్‌టర్మ్ కోచింగ్ సద్వినియోగం చేసుకోండి

- జిల్లా అధికారి ఎ.జగదీష్



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 6(జనంసాక్షి):** యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్-కమ్-మెయిన్స్)-2027 ఉచిత లాంగ్‌టర్మ్ కోచింగ్ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. జగదీష్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బీసీ స్టడీ సర్కిల్‌లో నిర్వహించనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్-కమ్-మెయిన్స్)--2027 ఉచిత లాంగ్‌టర్మ్ కోచింగ్ కార్యక్రమానికి దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోందన్నారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన డిగ్రీ ఉత్తీర్ణులైన అర్హులైన అభ్యర్థులు ఆగస్టు 7, 2026లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఈ కోచింగ్‌కు మొత్తం 150 మంది అభ్యర్థులకు ప్రవేశం కల్పించనున్నారు. అందులో 100 మందిని ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష ద్వారా, గతంలో యూపీఎస్సీ ప్రిలిమ్స్ ఉత్తీర్ణులైన 50 మంది అర్హులకు నేరుగా ప్రవేశం కల్పించబడుతుంది.ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.5,000 స్టైపెండ్, ఒకసారి రూ.5,000 పుస్తక నిధి, గ్రంథాలయ సౌకర్యం, అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే బోధన, సబ్జెక్ట్ వారీ పరీక్షలు, మూల్యాంకనం, మెరుగుదల సూచనలు అందించబడతాయి.

### అర్హతలు..

గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

ఉద్యోగంలో ఉండకూడదు

ఇతర విద్యా కోర్సులు అభ్యసించకూడదు

ఇతర ప్రభుత్వ సంక్షేమ శాఖల ద్వారా ఇలాంటి ఉచిత కోచింగ్ పొందకూడదు

యూపీఎస్సీ-2027 నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగి ఉండాలి

*మిగతా 12లో..*

## పెండింగ్ ఫైళ్ల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 06(జనంసాక్షి):** కలెక్టర్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు, ప్రజావాణి దరఖాస్తులు, ఆర్‌టీఐ దరఖాస్తులు, కోర్టు కేసుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండరాదని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఇతర కార్యాలయ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ఉద్యోగి తనకు అప్పగించిన బాధ్యతలను నిబంధనలకు అనుగుణంగా పూర్తి బాధ్యతతో నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ఫైళ్లను పరిశీలించే సమయంలో సంబంధిత చట్టాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, న్యాయస్థానాల తీర్పులు, నిబంధనలను పూర్తిగా అధ్యయనం చేసి స్పష్టమైన అభిప్రాయంతో ఫైల్‌ను సమర్పించాలని చెప్పారు. సందేహాలు ఉంటే సంబంధిత అధికారులతో లేదా తనతో చర్చించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఉద్యోగులు కాత్యలయం పనివేళల్లో సమయ పాలన పాటించాలని , బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని అన్ని సెక్షన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని హెచ్చరించారు.

ప్రతి సెక్షన్ ఉద్యోగి తన శాఖకు సంబంధించిన చట్టాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులు, తాజా మార్గదర్శకాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ఫైళ్ళను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

పాత దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా కొత్త ఫైళ్లను ముందుగా పరిష్కరించడం సరికాదని పేర్కొన్న కలెక్టర్, ముందుగా వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను స్వయంగా గుర్తించి పరిష్కారానికి చొరవ చూపే ఉద్యోగులను తాను గమనిస్తున్నానని తెలిపారు. కలెక్టరేట్‌కు ఉద్యోగులే వెన్నెముక



అని, వారు సమర్థవంతంగా పనిచేస్తేనే కార్యాలయానికి మంచి పేరు వస్తుందని పేర్కొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తుల పై సమీక్ష...

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించి దరఖాస్తుదారులకు త్వరగా సమాధానం ఇవ్వాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. ూ.తహసీల్దార్ లేదా ఇతర శాఖలకు పంపాల్సిన దరఖాస్తులను వెంటనే ఫార్వర్డ్ చేయాలని చెప్పారు. అలాగే ఆర్‌టీఐ దరఖాస్తుల పరిష్కారంలో కూడా ఎలాంటి జాప్యం ఉండరాదని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ ప్రతివాదిగా ఉన్న కోర్టు కేసుల్లో సంబంధిత శాఖలు వెంటనే కౌంటర్ దాఖలు చేసి దాని ప్రతిని సంబంధిత సెక్షన్‌కు అందజేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌ను ఏదైనా కేసులో పార్టీగా చేర్చిన వెంటనే ఆ విషయాన్ని పరిపాలన అధికారికి తెలియజేయాలని, కోర్టులో దాఖలు చేసిన అన్ని పత్రాల ప్రతులను సంబంధిత సెక్షన్‌లో రికార్డుగా భద్రపరచాలని సూచించారు.

ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, పరిపాలన అధికారి సువర్ణ రాజు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మొబైల్‌కు దూరం... లక్ష్యానికి చేరువ కావాలి

- **అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**

**మెదక్ బ్యూరో, ఆగస్టు 6(జనంసాక్షి):** విద్యార్థులు చిన్న వయస్సు నుంచే జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేయాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ సూచించారు. గురువారం మెదక్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విజయం సాధించాలంటే ప్రతిభతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, ఆత్మవిశ్వాసం, పట్టుదల కూడా అవసరమని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. విద్యార్థి దశలో అలవర్చుకునే మంచి అలవాట్లే భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయని చెప్పారు. తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుని, అందుకు అవసంమైన విద్య, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమేనని అన్నారు. మొబైల్ ఫోన్ వినియోగాన్ని విద్యార్థులు పరిమితం చేసుకోవాలని,



సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్, అనవసర వీడియోలతో విలువైన సమయాన్ని వృథా చేయవద్దని సూచించారు. "ఈరోజు చేసే చిన్న త్యాగమే రేపటి విజయానికి పునాది" అని పేర్కొంటూ, కొంతకాలం మొబైల్‌కు దూరంగా ఉంటే జీవితాంతం గర్వపడే విజయాలను సాధించవచ్చని చెప్పారు. మొబైల్‌లో గడిపే సమయాన్ని చదువు, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాల అభివృద్ధికి వినియోగించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులను నమ్మవద్దని, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు వివరాలు లేదా వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో పరిచయాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత ఫొటోలు, వివరాలను పంచుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం యువత ఆరోగ్యం, చదువు, భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తుందని అదనపు ఎస్పీ తెలిపారు. చెడు స్నేహాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండి లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. మాదక ద్రవ్యాల విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశం, ఎస్ఐలు నారాయణ, నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రభుత్వాసుపత్రిలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 6(జనంసాక్షి):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి మాట్లాడుతూ.. శిశువు పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు పట్టించడం అత్యంత అవసరమని తెలిపారు. తల్లిపాలు శిశువుకు మొదటి టీకా వంటివని, అవి రోగ నిరోధక శక్తిని పెంచి న్యుమోనియా, విరేచనాలు వంటి వ్యాధుల నుంచి రక్షిస్తాయని వివరించారు. తొలి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలే ఇవ్వాలని, ఏడవ నెల నుంచి అదనపు ఆహారం ప్రారంభించి, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించవచ్చని సూచించారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లుల్లో గర్భాశయ మరియు రొమ్ము క్యాన్సర్ ప్రమాదం తగ్గడంతో పాటు గర్భాశయం త్వరగా సాధారణ స్థితికి రావడానికి కూడా సహాయపడుతుందని తెలిపారు.



శిశువుకు తల్లిపాలు ఎంత ఎక్కువగా ఇస్తే అంత ఎక్కువగా పాలు ఉత్పత్తి అవుతాయని వివరించారు. ప్రభుత్వ కళాశాల నర్సింగ్ విద్యార్థులు తల్లిపాల ప్రాముఖ్యతపై రోల్‌ప్లే ప్రదర్శించి, తల్లిపాలు మరియు డబ్బా పాల మధ్య ఉన్న తేడాలను వివరించారు. అలాగే "తల్లిపాలు ముద్దు - గుట్కాలు వద్దు" అనే సందేశంతో ప్రత్యేక రోల్ ప్లే ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తల్లిపాల వారోత్సవాలకు సంబంధించిన పవర్‌ఫుల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం యునిసెఫ్ ప్రతినిధులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎన్‌ఆర్‌సి కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ లలితా దేవి, డీడబ్ల్యూఓ లలిత కుమారి, గైనకాలజీ హెచ్‌ఓడీ డాక్టర్ నాగలక్ష్మి, ఆర్‌ఎంఓ డాక్టర్ పద్మావతి, ప్రోగ్రాం ఆఫీసర్ నిర్మల, డీఐఓ డాక్టర్ శశాంక్, నర్సింగ్ సూపరింటెండెంట్ వసంత, వైద్యులు డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ రషికర్, సీడీపీఓ చంద్రకళ, సూపర్వైజర్ ఐశ్వర్య, పోషణ్ అభియాన్ డీపీఏ నవీన్ కుమార్, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, గర్భిణులు, బాలింతలు, నర్సింగ్ విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## సర్వ మతాల సారాంశం ఒక్కటే..

- **పరమత సహనం పెంపొందించుకోవాలి..**
- **బొల్లారంలో ఎలిం పవర్ చర్చిని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **అన్ని మతాల సారాంశం ఒక్కటేనని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు**



**జిన్నారం ఆగస్టు 7 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం బొల్లారం డివిజన్ పరిధిలోని బిసి కాలనీలో నూత నంగా నిర్మించిన ఎలిం పవర్ చర్చిని గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని మతాల సారాంశం శాంతి, ప్రేమ, మానవత్వమేనని పేర్కొన్నారు. మతాలు వేర్వేరు అయినప్పటికీ వాటి అంతిమ లక్ష్యం సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించడమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ పరమత సహనాన్ని పాటిస్తూ సామరస్య వాతావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యత, సామాజిక సౌభ్రాతృత్వం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. పటాన్చెరు నియోజకవర్గంలో మతసామరస్యం పెంపొందించడంలో భాగంగా సొంత నిధులతో దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, చర్చి ప్రతినిధి చంద్రప్ప, స్థానిక ప్రముఖులు, క్రైస్తవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

- **సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ నర్సింహా చారి**



**చేర్యాల, ఆగస్టు 06 (జనంసాక్షి):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జీవితము విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల చేర్యాల ప్రిన్సిపాల్ నర్సింహా చారి తెలిపారు. గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని తెలంగాణ అభివృద్ధి కోసం త్యాగం చేశాడని తెలిపారు. తెలంగాణ సాధన కోసము మూడుసార్లు ఉద్యమాన్ని నడిపి తెలంగాణ ఏర్పడక ముందే మరణించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు వైస్ ప్రిన్సిపాల్ వెంకటాద్రి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరిలో కలుపు నివారణ..

- **పోషక నిర్వహణపై రైతులకు అవగాహన**



**నర్సాపూర్, ఆగస్టు 6(జనంసాక్షి):** వరి సాగులో కలుపు నివారణ, సమగ్ర పోషక నిర్వహణపై రైతులకు గురువారం మల్లారెడ్డి విశ్వవిద్యాలయం విద్యార్థులు అవగాహన కల్పించారు. హైదరాబాద్‌లోని మల్లారెడ్డి విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్‌లో బి.ఎస్‌సి. (ఆనర్స్) అగ్రికల్చర్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కార్యానుభవ కార్యక్రమం (రావెప్)లో భాగంగా రామచంద్రాపురంలో సమాచార కేంద్రం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పంటలో ముందస్తు మొలకెత్తే (ప్రీ-ఎమర్జెన్స్), మొలకెత్తిన తర్వాత వచ్చే (పోస్ట్-ఎమర్జెన్స్) కలుపు మొక్కల నివారణకు అనుసరించాల్సిన పద్ధతులు, ఉపయోగించే కలుపు మందులు, వాటి మోతాదులు, వివిధ రకాల కలుపు మొక్కల నియంత్రణపై రైతులకు వివరించారు. అదేవిధంగా సమగ్ర పోషక నిర్వహణ ప్రాధాన్యాన్ని వివరిస్తూ, పోషకాల లోపంతో మొక్కల్లో కనిపించే లక్షణాలు, జింక్, ఇనుము వంటి సూక్ష్మపోషకాల అవసరం, సేంద్రియ పద్ధతుల ద్వారా పోషక నిర్వహణ వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు లక్ష్మణ్, యాదయ్య, అశోక్, భిక్షపతి తదితరులు పాల్గొని విద్యార్థులతో చురుకుగా సంభాషిస్తూ తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. విద్యార్థులు సిమ్మి తానియా, శ్రీకరిణి, వాసవి, హర్షిత కార్యక్రమాన్ని నిర్వహించారు.

## విద్యార్థులే పాలకులుగా వ్యవహరించిన వేళ



**నిజాంపేట, ఆగస్టు 6 (జనంసాక్షి):** విద్యార్థులకు పాలకవర్గం, వాటి బాధ్యతలపై అవగాహన కల్పించారు. నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులచే పాలకులుగా వ్యవహరించి, గ్రామ సమస్యలు, వాటి పరిష్కారం మార్గాలు వంటి వాటిపై అవగాహన కల్పించారు. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులుగా విద్యార్థులు వ్యవహరించి తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలు, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏ విధంగా పరిష్కారమవుతాయి. అనే దానిపై స్వయంగా విద్యార్థులే పరిష్కరించేలా నటన రూపంలో వ్యవహరించారు. కార్యదర్శి సంతోష్, ప్రధానోపాధ్యాయురాలు మాధురి, ఉపాధ్యాయులు శివరాములు, మహిపాల్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనంలో ప్రజాప్రతినిధులు



**చేర్యాల, ఆగస్టు 06(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను తెలుసుకునేందుకు ప్రజాప్రతినిధులు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. గురువారం చుంచనకోట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గ్రామ ఉపసర్పంచ్ వట్టిపల్లి ఆగయ్య, 8వ వార్డు మెంబర్ వడ్లకొండ వెంకటేశం విద్యార్థులతో కలిసి వరుసలో కూర్చొని మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ.. వడ్డించే భోజనం నాణ్యత, పరిశుభ్రత గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మంచి విద్యతో పాటు పోషకాహారం అందించడం ఉపాధ్యాయుల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు సంఖ్యలో పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ 83వ జయంతి వేడుకలు



మెదక్ టౌన్, ఆగష్టు 06(జనంసాక్షి): ఈ రోజు ఆచార్య జయశంకర్ గారి 83వ జయంతి వేడుకలు పట్టణంలోని కోర్టు రోడ్డులో విశ్వకర్మ ఎంప్లాయ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా విచ్చేసిన మెదక్ మున్సిపల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి అకిరెడ్డి కృష్ణరెడ్డి పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ ఉద్యమంలో వారి పాత్ర వారు చేసిన పోరాట పటిమ త్యాగాన్ని స్మరించుకున్నారు. నేటి యువత వారి ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శప్రాయంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిల్ల ఆంజ నేయులు, నాయకులు మాయ మల్లేశం,ఆర్కే శ్రీనివాస్ గొల్లబోయిన సునీల్, కేవల్ జగదీష్, రవి, వేణు గోపాల్ కసాపురం కిరణ్ చేదల, అరుణ్ సంఘం బాధ్యులు లక్ష్మయ్య, సాయిలు ,శ్రీనివాస్ చారి సాయి బాబా నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## కోహీర్ తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

- జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మార్వో సుప్రియ



కోహీర్, ఆగస్టు 6 (జనంసాక్షి): తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా కోహీర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) సుప్రియ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది, కార్యాలయ ఉద్యోగులు పాల్గొని జయశంకర్ సార్‌కు నివాళులర్పించారు. సంగా రెడ్డి జిల్లా కోహీర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పిస్తున్న ఎమ్మార్వో సుప్రియ, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



చౌటూర్, ఆగస్టు 06 (జనంసాక్షి): తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి గమ్యాన్ని, గమనాన్ని నిర్దేశించి యావత్ తెలంగాణ సమాజానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ 92వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు.

**ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి...**

తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన నేపథ్యంలో, జయశంకర్ సార్ కలలు గన్న బంగారు తెలంగాణను ఆవిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ పున రంకితం కావాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పి. సువర్ణ, పంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్‌లతో పాటు ఎంపీడీవో కార్యాలయ పరిపాలనా సిబ్బంది, పలువురు ముఖ్య నాయకులు పాల్గొని జయశంకర్ సార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జోహార్లు అర్పించారు.

# అర్ధరాత్రి ఆస్పత్రిలో తల్లీబిడ్డకు అండగా నిలిచిన జగ్గారెడ్డి

- పసిపాపకి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచన

సంగారెడ్డి, ఆగస్టు 6 (జనంసాక్షి): నాలుగు నెలల పసికందుకు ఫిట్స్ రావడంతో బుధవారం అర్ధరాత్రి ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకున్న ఓ తల్లికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అండగా నిలిచారు. ఆకస్మిక తనిఖీ కోసం ఆస్పత్రికి వచ్చిన ఆయన, చిన్నారి పరిస్థితిని గమనించి స్వయంగా ఎంసీహెచ్ (మాతా శిశు ఆస్పత్రి)కు తీసుకెళ్లి వెంటనే చికిత్స అందేలా చర్యలు చేపట్టారు.సమాచారం ప్రకారం, సంగారెడ్డికి చెందిన ప్రవళిక తన నాలుగు నెలల పాపకు ఒక్కసారిగా ఫిట్స్ రావడంతో తీవ్ర ఆందోళనకు గురైంది. కుటుంబ సభ్యులు అనారోగ్యంతో ఉండగా, డ్రైవర్‌గా పనిచేసే భర్త విధుల్లో ఉండటంతో అందుబాటులో లేకపోవడంతో ఆమె రాపిడో ఆటోలో అర్ధరాత్రి ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుంది. ఏ వార్డుకు వెళ్లాలో తెలియక పాపను ఎత్తుకొని మహిళల వార్డు వద్ద నిలిచి ఉండగా, అదే సమయంలో ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహిస్తున్న జగ్గారెడ్డి ఆమెను గమనించారు.
ఆమె పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగ్గారెడ్డి, చిన్నారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని గుర్తించి తన కారులోనే తల్లీబిడ్డను ఎంసీహెచ్‌కు తరలించారు. అక్కడ రెండో అంతస్తులోని చిన్నారుల వార్డుకు వెళ్లి వైద్యులతో మాట్లాడి వెంటనే చికిత్స ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు. వైద్యులు చిన్నారిని పరీక్షించగా, ఇటీవల ఇచ్చిన వ్యాక్సిన్ ప్రభావంతో ఫిట్స్ వచ్చినట్లు గుర్తించి అవసరమైన చికిత్స అందించారు. అనంతరం ప్రవళిక భర్తతో జగ్గారెడ్డి ఫోన్‌లో మాట్లాడి, చిన్నారికి చికిత్స ప్రారంభమైందని తెలియజేస్తూ వెంటనే ఆస్పత్రికి రావాలని సూచించారు. అర్ధరాత్రి వేళ తీవ్ర ఆందోళనలో ఆస్పత్రికి చేరుకున్న తల్లికి ధైర్యం చెప్పడంతో పాటు, చిన్నారికి సకాలంలో వైద్య సేవలు అందేలా జగ్గారెడ్డి చొరవ చూపడం స్థానికంగా చర్చనీయాంశమైంది.



## బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేత

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి

హవేలి ఘనపూర్ మండలం, ఆగస్టు 06 (జనంసాక్షి): హవేలి ఘనపూర్ మండలం రాజిపేట్ గ్రామానికి చెందిన గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు దామరాంచ నారగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.
ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. దివంగత నారగౌడ్ గ్రామాభివృద్ధికి, గౌడ సంఘ బలోపేతానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా ఆర్థిక సాయం అందజేసి, భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కష్టకాలంలో ప్రజలతో కలిసి నిలబడటం బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతమని, బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.





అనంతరం గత 15 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన తిగుళ్ల నర్సవ్వ కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు.
ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్య రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, మాజీ సర్పంచులు యామిరెడ్డి, చెన్నగౌడ్, లంబాడి రాములు, మాజీ ఎంపీటీసీ దుర్గారావు, నాయకులు నారాయణరెడ్డి, గోపాల్‌రావు, రామారావు, బుజంగరావు, శ్రీహరి, గంజి నవీన్, కిరణ్ గౌడ్, సంతోష్ గౌడ్, ఆంజనేయులు, కిషన్ గౌడ్, విట్టల్, బాబాగౌడ్, కుమ్మరి విట్టల్తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకు పోలీసు జాగిలంతో ఆకస్మిక తనిఖీలు

- టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



నారాయణపేట ఆగస్టు 6(జనంసాక్షి): జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు జిల్లాలో డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాల నిర్మూలన లక్ష్యంగా నారాయణపేట పట్టణంలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఈగల్ ఫోర్స్ బృందంతో కలిసి ప్రత్యేక శిక్షణ పొందిన నార్కోటిక్స్ స్నిఫర్ పోలీసు జాగిలం "విక్కి" సహాయం తో బస్ స్టాండ్ పరిసర ప్రాంతాలు, పాన్ షాపులు, రెస్టారెంట్లు అనుమానాస్పద ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్లు వెల్లడిం చారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల రవాణా,నిల్వ, విక్రయాలు మరియు వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతు న్నారని తెలిపారు. యువ త మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, డ్రగ్స్ సమా జాన్ని నాశనం చేసే ప్రమాదకర మైన వ్యసనమని అన్నారు. ప్రజలు ఎవరైనా గంజాయి, డ్రగ్స్ లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తు న్నా, రవాణా చేస్తున్నా లేదా వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1908 లేదాడయల్-100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చి న వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతా యని తెలిపారు.ఈ తనిఖీల్లో నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పీసీ పరమేష్ ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మెదక్ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో



మెదక్ మున్సిపాలిటీ, ఆగష్టు 06, (జనంసాక్షి): మెదక్ మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డులో రూ.1 కోటి 6 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఘనంగా శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే మా ప్రభుత్వ ధ్యేయం. అభివృద్ధి అంటే కేవలం ప్రకటనలు కాదు... ప్రజల జీవితాల్లో కనిపించే మార్పు.
మెదక్ పట్టణంలోని ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యం కల్పిస్తూ, నాణ్యమైన రహదారులు, డ్రైనేజీలు, వంటి మౌలిక సదుపాయాలను అందించడం మా బాధ్యత" అని అన్నారు. 13వ వార్డు ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.
మెదక్ అభివృద్ధి కోసం డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు గారి నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, కౌన్సిలర్ చెదల్ సంధ్య నవీన్ కుమార్, అస్తరుగల్ల బాలరాజ్, రాజశేఖర్, అరుణ, సిద్ధిరాములు, కో-ఆప్షన్ సభ్యురాలు అనూష తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 6 (జనంసాక్షి):** తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ... 1934 ఆగస్టు 6న జన్మించిన ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని తెలంగాణ ప్రజల హక్కులు, స్వాభిమానం, సమాన అభివృద్ధి కోసం అంకితం చేశారని అన్నారు. తెలంగాణ సమస్యలను చారిత్రక, ఆర్థిక, సామాజిక కోణాల్లో విశ్లేషించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసిన గొప్ప సిద్ధాంతకర్తగా, ఆలోచనాపరుడిగా ఆయన చిరస్థాయి



గా నిలిచిపోయారని పేర్కొన్నారు. జయశంకర్ బోధించిన విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజసేవ వంటి ఆదర్శాలను యువత ఆచరణలో పెట్టాలని, సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారన్నారు. ప్రజల భద్రతతో పాటు రాజ్యాంగ విలువల పరిరక్షణకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని, జయశంకర్ ఆశయా




లకు అనుగుణంగా శాంతియుత, సురక్షిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మావతి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఆర్ఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్ఐ డానియెల్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

# చేర్యాల మున్సిపాలిటీలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**చేర్యాల, ఆగస్టు 06(జనంసాక్షి):** తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలను చేర్యాల పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పురపాలక సంఘ చైర్‌పర్సన్ ముస్త్యాల అరుణ, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ ఎస్. నాగేందర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చైర్‌పర్సన్ ముస్త్యాల అరుణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కౌన్సిలర్లు, అధికారులు, ఉద్యోగులు ఆయన చూపిన మార్గంలో ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారికి ఘనంగా నివాళులు అర్పించారు.

# ఎస్‌బీఐ ఫౌండేషన్ - భవిష్య భారత్

- ప్రపంచ తల్లిపాల వారోత్సవ అవగాహన కార్యక్రమం




**గట్టు,ఆగస్టు 6 (జనంసాక్షి);** గట్టు మండలం తారాపురం గ్రామంలో ఎస్‌బీఐ ఫౌండేషన్, భవిష్య భారత్ ఆధ్వర్యంలో ఎస్‌బీఐ సంజీవని ప్రాజెక్ట్ ద్వారా ప్రపంచ తల్లిపాల వారోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా పుట్టిన తొలి గంటలోనే తల్లిపాలను ప్రారంభించడం, తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, రెండు సంవత్సరాల వరకు పరిపూరక ఆహారంతో పాటు తల్లిపాలను కొనసాగించడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అలాగే సరైన పాలిచ్చే విధానం, శిశువును ఎత్తుకునే పద్ధతిని వివరించారు. అనంతరం బాలింతలకు రాగి పొడిని పంపిణీ చేసి దాని పోషక విలువలను వివరించారు. కార్యక్రమం ద్వారా తల్లి--శిశు ఆరోగ్యంపై గ్రామస్తుల్లో అవగాహన పెంపొందించబడింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పవన్ రెడ్డి, డాక్టర్ ఇందు, ఆశా మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్‌కి ఘన నివాళులు



**మల్దకల్, ఆగస్టు 6(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని అంకితం చేసి, తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా నిలిచిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం పెద్దొడ్డిలో ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.విద్యార్థులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణతో చదువుకుని సమాజానికి సేవ చేయాలని సూచించారు.అనంతరం ఉపాధ్యాయులు చక్రధర్, నాగరాజు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాల్‌కల్‌లో వేడుకగా తల్లిపాల వారోత్సవాలు

- హాజరైన జహీరాబాద్ ఇన్చార్జి సీడీపీఓ సుశీల



**న్యాల్‌కల్, ఆగస్టు 06(జనంసాక్షి):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం న్యాల్‌కల్‌లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేడుకను ఉత్సాహంగా, ఉల్లాసంగా, ఘనంగా జరుపుకున్నారు. వారోత్సవానికి జహీరాబాద్ ఇంచార్జ్ సిడిపిఓ సుశీల మాతలకు (తల్లులు) తల్లిపాల విశిష్టతను స్పష్టంగా వివరించారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో ప్రయోజనం చేకూరనుందని తప్పనిసరిగా, క్రమం తప్పకుండా బిడ్డకు తల్లిపాలను అందించాలని మాతలకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వైశాలి, అంగన్వాడి పర్యవేక్షకులు సద్గుణ, విజయలక్ష్మి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, స్థానిక నాయకులు శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశలు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు శిశువుకు అమృతం వంటివి



**నంగునూరు, ఆగస్టు 6(జనంసాక్షి):**
తల్లిపాలు శిశువుకు అమృతం వంటివని ఐసీడీఎస్ సూపర్వైజర్ రమాదేవి, అక్కెనపల్లి గ్రామ సర్పంచ్ పోతరాజు రేణుక-రమేష్ పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నంగునూరు మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ మేరకు వారు తల్లిపాల ప్రాధాన్యతపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిశువు జన్మించిన మొదటి గంటలోపే తల్లిపాలు పట్టించడం ద్వారా బిడ్డకు అవసరమైన పోషకాలు అంది రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. పుట్టిన గంటలోపు ముర్రు పాలను తప్పనిసరిగా శిశువుకు ఇవ్వాలని చెప్పారు. అవే బిడ్డకు తొలి టీకాల వంటివని వివరించారు. పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని చెప్పారు. ఆరు నెలలు పూర్తయిన తర్వాత అనుబంధ ఆహారాన్ని ప్రారంభించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరు నెలలు పూర్తిచేసుకున్న చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగారపు అఖిల కృష్ణ, అంగన్వాడీ టీచర్లు పద్మ, లింగవ్వ వసుమతి, పంచాయతీ కార్యదర్శి పద్మ, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

- ఎమ్మార్వో హరిచంద్ర ప్రసాద్



**సదాశివపేట, ఆగస్టు 6(జనంసాక్షి):**తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మార్వో హరిచంద్ర ప్రసాద్ అన్నారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎమ్మార్వో హరిచంద్ర ప్రసాద్ పూలమాల నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో, ఆర్ ఐ,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి..



**టేక్మాల్, ఆగస్టు 6 (జనంసాక్షి):**
తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని టేక్మాల్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు.తెలంగాణ ఆత్మగౌరవానికి జయశంకర్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యార్థులు ఆయన ఆశయాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఆయన జీవిత చరిత్ర, ఉద్యమ ప్రస్థానంపై ప్రసంగాలు నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, కమ్మరి సిద్ధయ్య, నాయికోటి భాస్కర్, సాయిబాబా, సురేష్, గోవింద్ చారి, రాజేందర్, సాయిలు, రవి, రాములు, శ్రీనివాస్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి..

**కొండపాక, ఆగస్టు 6 (జనంసాక్షి):**
తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కొండపాక మండల కేంద్రంలో పార్టీలకు అతీతంగా జయశంకర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక సర్పంచ్ మంచాల నవీన్, కల్లు గీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర కో-కన్వీనర్ అంబటి బాలచందర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, యువకులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంచాల నవీన్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఎర్ర నర్సింలు, బొద్దుల చంద్రయ్య, కాశబోయిన నర్సింలు, దొమ్మాట నర్సిమ్హారెడ్డి, మారబోయిన కుమార్, అయ్యవారి గోపాల్, ఎర్ర భిక్షపతి, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలు



**ఉప్పునుంతల, (జనంసాక్షి):** తెలంగాణ సిద్ధాంతకర్త, మేధావి, ఉద్యమకారుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతి వేడుకలను గురువారం ఉప్పునుంతల మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఆయన చిత్రపటానికి తహసీల్దార్ అద్దంకి సునీత ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

* ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక పూజలు





**కోహీర్, ఆగస్టు 6 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల పరిధిలోని కావేలి గ్రామంలో గ్రామదేవత పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణ లో బోనాలు ఎత్తుకొని డప్పుల వాయిద్యాల నడుమ గ్రామ ప్రధాన వీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వ హించి నైవేద్యాలు సమర్పించారు. గ్రామ ప్రజలు సుఖశాంతులు, మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ బోనాల ఉత్సవాల్లో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.బోనాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోహిర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ సువర్ణ మల్లన్న పాటిల్ గ్రామ సర్పంచ్ లియాకత్ చింతల్ గట్టుసర్పంచ్ విద్యాసాగర్ కొత్తూరు సర్పంచ్ మాణిక్ ప్రభు పాటిల్ మాజీ సర్పంచ్ జగదీశ్ రెడ్డి ఉప సర్పంచ్ నాగరాజ్ శంకర్ రెడ్డి శ్రీనివాస్ యాదవ్ హెగ్బాల్ వైద్యనాథ్ కిష్టయ్య మాజీ సర్పంచ్ మొగులయ్య బాలరాజ్ మురళి యాదవ్ సమ్మయ్య చింటూ వ్యాపారవేత నర్సింలు గ్రామస్తులు అందరు పాల్గొన్నారు

## రేషన్ షాపుల వద్ద మాస్కులు ధరించడంలో నిర్లక్ష్యం

* సీపీఐ డివిజన్ నాయకుడు ఆరుగొండ మల్లేష్



**చేర్యాల, ఆగస్టు 06 (జనంసాక్షి):** కరోనా, వైరల్ జ్వరాలు పెరుగుతున్న నేపథ్యంలో రేషన్ షాపుల వద్దకు వచ్చే లబ్ధిదారులు మాస్కులు ధరించకపోవడంతో అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పలుమార్లు అవగాహన కల్పించినా, రేషన్ సరుకుల కోసం వచ్చే వారు భౌతిక దూరం పాటించడం లేదని సీపీఐ డివిజన్ నాయకుడు ఆరుగొండ మల్లేశం అన్నారు. మాస్కులు లేకుండా గుంపులుగా నిలబడి సరుకులు తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు మాస్కులు లేకుండా రావడంతో అధికారులు ఇబ్బంది పడుతున్నారు. డీలర్లు చెప్పినా కొందరు లబ్ధిదారులు పట్టించుకోవడం లేదు. మాకు ఏమీ కాదు అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో రేషన్ షాపులే కరోనా వ్యాప్తికి కేంద్రాలుగా మారే ప్రమాదం ఉందని ఆరోగ్య సిబ్బంది హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో రేషన్ షాపులకు వచ్చే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని పౌరసరఫరాల శాఖ అధికారులు సూచించారు. నిబంధనలు పాటించని వారికి సరుకులు ఇవ్వబోమని డీలర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, మాస్కులు తప్పనిసరిగా ధరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పునరావాస గ్రామాల్లో పూర్తిస్థాయిలో వసతులు

* నిర్వాసితులందరికీ ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి కృషి
* సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 6(జనంసాక్షి);** ర్యాలంపాడు, చిన్నోనిపల్లి,నాగర్ దొడ్డి పునరావాస గ్రామాల్లోని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆర్ అండ్ ఆర్ కేంద్రాల్లో సదుపాయాలపై కలెక్టర్, ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పునరావాస గ్రామాల్లో నిర్వాసితులందరూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు సహకారం అందిస్తామన్నారు. ర్యాలంపాడు ఆర్ అండ్ ఆర్ గ్రామంలో ఇండ్ల నిర్మాణానికి ఇంకా 5 ఎకరాల భూమిని సేకరించడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్లాట్లను మంజూరు చేస్తామన్నారు. ఆయా పునరావాస గ్రామాల్లో అంతర్గత రహదారులు,డ్రైనేజీ నిర్మాణంతో పాటు తాగునీరు, విద్యుత్, తదితర మౌలిక సదుపాయాలన్నీ కల్పించడం జరుగుతుందన్నారు. పాఠశాలల భవన నిర్మాణాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఆలయాల నిర్మాణం, ఇతర పనులన్నింటినీ వేగవంతం చేసి నిర్వాసిత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద నీరు వస్తుండడంతో జూరాల కుడి కాలువ పరిధిలో ఆయకట్టు రైతులు వరి సాగు చేస్తే పంట చేతికొచ్చే వరకు నీటి విడుదల విషయంలో, చివరి డిస్ట్రిబ్యూటరీతో పాటు ఆర్డీఎస్ లింక్ కాలువలకు నీళ్లు అందించే విషయంపై నీటి పారుదల శాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు సూచించడం జరిగిందని కలెక్టర్ తెలియజేశారు. నీటిపారుదల శాఖ ఎస్ఈ కేశవరావు స్పందిస్తూ రైతులు వరి సాగు చేయడం, పంటలు చేతికొచ్చే వరకు నీటి లభ్యత ఆధారంగా కాలువలకు నీటిని విడుదల చేసే అంశాన్ని రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే ప్రకటన విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాసరావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, సర్వే ఏడి నూకరాజు, ఇతర ఇరిగేషన్ అధికారులు, సంబంధిత మండలాల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## స్పందించిన అధికారులు.. చిన్నఘనాపూర్‌లో వర్షపు నీటి సమస్యపై పరిశీలన

* పూరి గుడిసెల్లోకి నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలి: ఎంపీడీవో ఉన్నిసా బేగం
* సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: సర్పంచ్ మధుసూదన్ రెడ్డి



**కొల్చారం, ఆగస్ట్ 6 (జనంసాక్షి):** కొల్చారం మండలం చిన్నఘనాపూర్ గ్రామం లోని ఎస్సీకాలనీలో పూరి గుడిసెల్లోకి వర్షపు నీరు చేరుతున్న సమస్యపై జనంసాక్షి దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు గురువారం గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. కొల్చారం ఎంపీడీవో ఉన్నిసా బేగం, చిన్నఘనాపూర్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఇందిరా ప్రియదర్శిని, సందీప్ కుమార్ కలిసి సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉన్నిసా బేగం మాట్లాడుతూ, ఎట్టి పరిస్థితుల్లోనూ పూరి గుడిసెల్లోకి వర్షపు నీరు చేరకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు.నీటి నిల్వలు ఏర్పడుతున్న ప్రాంతాల్లో వెంటనే డ్రైనేజీ, నీటి పారుదల సౌకర్యాలు కల్పించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపడతామని, వర్షపు నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎంపీడీవోకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారుల భద్రత అందరి బాధ్యత

* మానవ అక్రమ రవాణాపై సమాజమంతా అప్రమత్తం కావాలి
* బాధితులు వెంటనే హెల్ప్‌లైన్‌లను ఆశ్రయించాలి
* జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి






**వనపర్తి బ్యూరో ఆగస్టు 6 (జనంసాక్షి):** మహిళలు, చిన్నారుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు సమాజంలోని అన్ని వర్గాలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి జిల్లా ఐడీఓసీ సమావేశ మందిరంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ శక్తి మహిళా సాధికారత కేంద్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జడ్పీ సీఈవో యాదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా వల్ల మహిళలు, బాలికలు, చిన్నారులు ఎదుర్కొనే ప్రమాదాలు, రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించారు. ఉద్యోగాలు, విదేశీ ఉపాధి, విద్య పేరుతో తప్పుడు హామీలు ఇచ్చి మోసం చేయడం, సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెంచుకుని వల వేయడం, నకిలీ వివాహాలు, చిన్నారులను ప్రలోభపెట్టడం లేదా అపహరించడం వంటి మార్గాల ద్వారా అక్రమ రవాణా జరుగుతోందని వివరించారు. ఇలాంటి ముఠాల బారిన పడితే వ్యక్తిగత స్వేచ్ఛ కోల్పోవడం, శారీరక – మానసిక హింసకు గురికావడం, చదువు, భవిష్యత్తు దెబ్బతినడం, కుటుంబాలకు దూరమవడం వంటి తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని హెచ్చరించారు. సోషల్ మీడియాలో పరిచయమయ్యే వ్యక్తులను గుడ్డిగా నమ్మవద్దని, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను పంచుకోవద్దని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మానవ అక్రమ రవాణా నిర్మూలనలో ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మోసపు ఉచ్చులో చిక్కుకున్న బాధితులు అత్యవసర సహాయం కోసం 112 (పోలీసు అత్యవసర సేవలు), 181 (మహిళల హెల్ప్‌లైన్), 1098 (బాలల హెల్ప్‌లైన్) నంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి, హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్ఐ అంజాద్, జీసీడీఓ, ఏఎస్ఓ, సీడీపీఓలు, ఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చిన్నమ్మ థామస్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, డీహెచ్ఈడబ్ల్యూ స్టాఫ్, సఖి టీమ్, షీ టీమ్, భరోసా టీమ్, ఐసీపీఎస్ టీమ్, మహిళా పోలీసులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

### ప్రొఫెసర్ జయశంకర్

# ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి



**మల్దకల్, ఆగస్టు 6 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని పి.యం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త,ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని గురువారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ హెచ్ఎంమాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జీవితాంతం తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధన కోసం కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు. విద్యార్థులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యతో పాటు సమాజ సేవలోనూ ముందుండాలని సూచించారు.ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ జీవితం,తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర, విద్యారంగానికి చేసిన విశిష్ట సేవలను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు తెలంగాణ గీతాలు ఆలపించి,జయశంకర్ ఆశయాలపై ప్రసంగాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి నుంచే బీహెచ్ఈఎల్ పెద్దమ్మ బోనాల జాతర

- ముస్తాబైన అమ్మవారి ఆలయం
- 3 రోజులపాటు ఘనంగా జరగనున్న ఉత్సవాలు
- భారీగా తరలిరానున్న భక్తులు





సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 6(జనంసాక్షి): సంగారెడ్డి జిల్లా బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ఆషాఢ మాస బోనాల జాతర ఉత్సవాలు ఈనెల 7 శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి అధికారికంగా ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహక సంస్థ చైర్మన్ ఉమా మహేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి విశ్వనాథం, ప్రచార కార్యదర్శులు మాణిక్‌రెడ్డి, వేణు గోపాల్‌రెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో బోనాలు, తొట్టెల ఊరేగింపులు, వివిధ కుల సంఘాల ప్రత్యేక కార్యక్రమాలతో ఇప్పటికే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపో తోంది. భక్తుల రద్దీకి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని నిర్వాహకులు పేర్కొ న్నారు. ఉత్సవాలను శుక్రవారం ఉదయం బీహెచ్ఈఎల్ కర్మాగార ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాసరావు ప్రారంభిస్తారని తెలిపారు. శనివారం అమ్మవారిని శాకాంబరీ మాతగా అలంకరించి విశేష పూజలు నిర్వహించనుం డగా, ఆదివారం (ఆగస్టు 9) ప్రధాన బోనా లు, ఊరేగింపులు ఘనంగా జరుగుతాయని వెల్లడించారు. బీహెచ్ఈఎల్ ఉద్యోగులు, స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయ వంతం చేయాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి.. సమస్యలు అన్ని పరిష్కరిస్తా..



నిజాంపేట, ఆగస్టు 6(జనంసాక్షి): గత ప్రభుత్వంలో అభివృద్ధి పూర్తిగా కుంటు పడిందని, కాంగ్రెస్ హయాంలో నీరు పేద లకు సైతం అభివృద్ధి పథకాలు అందుతున్నా యని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు గురువారం నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ, మహిళా సంఘాల సమాఖ్య భవన ప్రారంభోత్సవాన్ని సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డితో కలసి ప్రారంభించారు. ఏర్పాటు చేసిన సమావేశం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం లో అభివృద్ధి అడుగంటిందని, మెదక్ నియోజకవర్గన్నీ నేడు అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతున్న ఘనత కాంగ్రెస్దే నన్నారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజ లకు వివరించారు. గ్రామాల అభివృద్ధి కాం గ్రెస్‌లోనే సాధ్యమన్నారు. అనంతరం సర్పంచ్ గ్రామానికి గత కొన్ని ఏళ్లుగా బస్సు సౌకర్యం లేదని బస్సు సౌక ర్యం కల్పించాలని, చల్మెడ, నందగోకుల్ గ్రామాలకు కంకర రోడ్డులో ఇబ్బందులు పడుతున్నామని తారు వెయ్యాలని, ఇస్సా నగర్, నందగోకుల్ గ్రామ మధ్య బ్రిడ్జి ధ్వంసమైందని నూతన బ్రిడ్జి మంజూరు చెయ్యాలని సమావేశంలో కోరారు. అలాగే ఇటీవల రామాయంపేట జాతీయ రహదారి 44పై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయ పడిన నస్కల్ గ్రామానికి చెందిన విద్యార్థు లను పరామర్శించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమార్, కార్యదర్శి భాగ్యలక్ష్మి, నాయకులు బాల్ రెడ్డి, అమరసేన రెడ్డి, వెం కట్ గౌడ్, దేశెట్టి సిద్దరాములు, లక్ష్మా గౌడ్, అందే స్వామి మ్యాదరి నర్సింలు తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధితో పేదలకు మనో నిబ్బరం



శివ్వంపేట, ఆగస్ట్ 6(జనంసాక్షి): పేదింటి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థికంగా మనో నిబ్బరం కలిగిస్తాయని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శివ్వంపేట మండలంలోని గంగాయిపల్లి గ్రామానికి చెందిన కొమ్ముల సంతోష్ కూతురు కొమ్ముల శ్రీనికకు ప్రభుత్వం నుండి మంజూరైన రూ.25 వేల 5 వందల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సర్పంచ్ సాయిలు, ఉపసర్పంచ్ తాటి పవన్ గుప్త చేతులమీదుగా గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ వైద్య చికిత్సల భారాన్ని భరించలేక ఇబ్బందులు పడుతున్న పేద మధ్యతరగతి కుటుంబా లకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో గంగాయిపల్లి ఉపసర్పంచ్ తాటి పవన్ గుప్తా, యాదగిరి, సదానందం, సత్య నారాయణ, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు తొలి టీకా



బెజ్జంకి,ఆగస్టు 6,(జనంసాక్షి): మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం బెజ్జంకి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు పండ్లు,బ్రెడ్‌లు,పిల్లలకు బిస్కెట్లు,పల్లీలు పంపిణీ చేశారు.అనంతరం తల్లిపాల ప్రాముఖ్యత,శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలు అందించే ప్రయోజనాలు,పౌష్టికాహారం వల్ల కలిగే లాభాలు,గర్భిణులు మరియు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వక్తలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి గ్రామ సర్పంచ్ బొల్లం శ్రీధర్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ వెగ్గలం జానకిరాములు,క్లబ్ కార్యదర్శి చెన్నాడి సుధాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ దుమాల మహేష్,జిల్లా క్యాబినెట్ సభ్యులు నా రెడ్డి సుదర్శన్ రెడ్డి,మోహన్ రెడ్డి,అంగన్‌వాడీ టీచర్లు జయలక్ష్మి,భూదేవి పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలు

- డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్



మెదక్ బ్యూరో, ఆగస్టు 6(జనంసాక్షి): ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటాలని డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ అన్నారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో గురువారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి ఉపేందర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



పుల్కల్, ఆగస్టు 6 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర సాధన సిద్ధాంతకర్త, విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను గురువారం పుల్కల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తహసీల్దార్ కృష్ణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి తహసీల్దార్ కృష్ణతో పాటు రెవెన్యూ అధికారులు,సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ నాయక్ తహసిల్దార్ సతీష్ కుమార్, కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలను కొనియాడారు.

# ఇసుక అక్రమ రవాణాపై కోహెడ పోలీస్ దాడులు



కోహెడ, ఆగస్టు 07(జనంసాక్షి): కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూరెల్ల గ్రామ శివారులోని మోయ తుమ్మెద వాగు నుండి అక్రమ ఇసుక తవ్వకాలు రవాణాపై కోహె డ పోలీస్‌లు మెరుపు దాడులు నిర్వహించారు. అక్రమం గా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను స్వాధీనపరచుకుని కేసు నమోదు చేసినట్లు కోహెడ ఎస్సై పుల్ల అభిలాష్ తెలిపారు. ఘటన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. 06 తేదీన గురువారం కూరెల్ల గ్రామ శివారు లోని మోయ తుమ్మెద వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుం డా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో కోహెడ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఒక ట్రాక్టర్ అక్రమ ఇసుక రవాణా చేస్తుండగా అట్టి ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితుడు తరలిస్తున్న ఇసుకకు సంబంధించిన ఎటువంటి అధికారిక అనుమతు లు అతని వద్ద లేవని పోలీసులు గుర్తించారు.స్వాధీనం చేసుకున్నవాహనము, వ్యక్తి వివరాలు ట్రాక్టర్ బి.టి.జి -36-ఏ -8278, ట్రైలర్ టి జి 36-ఏ 8277 ద్వారా బుర్ర రాకేష్, తండ్రి రమేష్, గ్రామం కూరెల్లకు చెందిన వ్యక్తి, పట్టుబడిన ఇసుక ట్రాక్టర్ కోహెడ పోలీస్ స్టేషన్‌కు తరలించి, నిందితుని పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు, జైలు శిక్ష కూడా తప్పదని ఈ సందర్భంగా ఎస్ఐపి అభిలాష్ హెచ్చరించారు.

# ఈనెల 10వ తేదీన జైలు బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



మిడ్జిల్, ఆగస్టు 6. (జనంసాక్షి): క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైలు భరోను విజయవంతం చేయాలని గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామపంచాయతీ. ఆశ అంగన్వాడీ. వివోఏలు. హమాలీలు. రైతులు. వ్యవసాయ కూలీలు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి జిల్లా అధ్యక్షులు పోలే జగన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బాగి కృష్ణయ్యా. గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం వెంకటేష్ గౌడ్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య. ఎందరో పోరాటయోధుల ప్రాణ త్యాగంతో సాధించుకున్న దేశ స్వతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతుందని బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు మతోన్మాదులకు వ్యతిరేకంగా కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలు ప్రజాతంత్ర వాదులు పోరాడాలని క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకోవాలని అందుకోసం దేశవ్యాప్తంగా ఈనెల 10వ తేదీ జైలు బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు జంగయ్య. బాలస్వామి. వెంకటయ్య యాదయ్య మాసమ్మ .లక్ష్మమ్మ. లాలమ్మ. అంగన్వాడీ యూనియన్ నాయకులు లీలావతి. నర్మదా. కళావతి. ఆశా యూనియన్ నాయకులు సుజాత. చిన్నమ్మ. బాలమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికుల పని ఒత్తిడి తగ్గించాలి



**తూప్రాన్, ఆగస్టు 6(జనంసాక్షి):** విద్యుత్ సబ్స్టేషన్లలో పనిచేసే కార్మికులకు పనివర్తి తగ్గించాలనీ తూప్రాన్ డి ఈ కి వినతిపత్రం సమర్పించారు. TVAE JAC తూప్రాన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తూప్రాన్ డివిజన్ పరిధిలోని ఆర్టిజన్స్ , సబ్ స్టేషన్ ఆపరేటర్లపై బలవంతంగా SASA యాప్‌లో లాగ్ బుక్ ఎంట్రీలు చేయాలని ఒత్తిడి తీసుకురావడం పై TVAEJAC తీవ్రంగా వ్యతిరేకిస్తోంది sasa యాప్ ద్వారా అదనపు బాధ్యత కార్మికులపై పనిభారం పెంచడమే.ాాూాా యాప్ లాగ్ బుక్ ఎంట్రీలు చేయబోమని మాకు ల్యాప్ ట్యాప్ లేదా ఆండ్రాయిడ్ ఫోన్ మరియు 4 వ సబ్ స్టేషన్ ఆపరేటర్ని నియమిస్తేనే sasa యాప్ లాగ్ బుక్ ఎంట్రీ చేస్తామని అలాగే ప్రతి సబ్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని తూప్రాన్ డివిజన్ ఆఫీస్‌లో DE దశరథ్ గారికి మెమొరాండం ఇవ్వండి జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ బి ఎన్ స్వామి గారు తూప్రాన్ డివిజన్ చైర్మన్ రాజిరెడ్డి కన్వీనర్ హరికాంత్ గౌడ్ మరియు డివిజన్ కమిటీ నాయకులు పాల్గొన్నారు

# కోడంగల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం బహుళ శాఖల నిపుణుల పర్యటన

- **నియోజకవర్గంలో కొనసాగుతున్న మౌలిక వసతుల పనుల పరిశీలన**
- **నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచన**

**గుండుమాల్, ఆగస్ట్ 6(జనంసాక్షి):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు కొడంగల్ నియోజకవర్గానికి వ్యవసాయ మరియు ఉద్యానవన, మార్కెటింగ్ అభివృద్ధి ప్రణాళికను రూపొందించేందుకు బహుళ-శాఖల నిపుణుల బృందం నియోజకవర్గం లో కోస్గి డివిజన్ అగ్రికల్చర్ గుండుమాల్ మండలలో పర్యటించడం జరిగింది.
నిపుణుల కమిటీ రైతులతో సమావేశమై వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన రైతులకు ప్రధాన అవసరాలు, సూచనలను నమోదు చేసింది. రైతులు ప్రధానంగా కొన్ని డిమాండ్స్ నీ కమిటీ కి చూచించడం జరిగింది. సోలార్ ఫెన్సింగ్, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ నీటిపారుదల వ్యవస్థలపై సబ్సిడీ, టార్పాలిన్లు, పవర్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, పుట్టగొడుగుల (మష్రూమ్) సాగు యూనిట్లు, వర్మీ కంపోస్ట్ యూనిట్లు, వ్యవసాయ గిడ్డంగులు, కూరగాయల కోసం కోల్డ్ స్టోరేజ్ మరియు డ్రై స్టోరేజ్ సౌకర్యాలు, అలాగే రోటావేటర్ వంటి ట్రాక్టర్ , డెయిరీ యూనిట్లు, కస్టమ్ హైరింగ్ సెంటర్స్/అనుబంధ వ్యవసాయ పరికరాల అవసరాన్ని తెలియజేశారు. ఈ అవసరాలను వ్యవసాయ మరియు ఉద్యానవన అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో పరిగణనలోకి తీసుకునేందుకు నమోదు చేయబడింది. కొడంగల్ రైతుల ఆదాయం రెట్టింపు చేయడానికి మరియు మహిళలలను కోటీశ్వరులని చేయాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు .



ఈ కార్యక్రమంలో లో డిడిఎ రేఖ, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, ఇక్రిశాట్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా హరి కిషన్, పిజెటిఎస్ఎయు ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డా సుధాకర్, ఎస్కెఎల్ఎహ్యు సైంటిస్ట్ డా భగవాన్, తెలంగాణ ఫుడ్ ప్రోసెసింగ్ ఆఫీసర్ డా సుష్మా, సెర్ప్ డిపార్టుమెంట్ డా రజిత, జిల్లాఉద్యాన అధికారి సాయిబాబా, జిల్లా డిఆర్డిఒ వెంకట్రాములు, గుండుమల్ సర్పంచ్ గొల్ల శ్రీశైల, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, అగ్రికల్చర్ డిపార్టుమెంట్ ఎడిఎ రామకృష్ణ, వ్యవసాయ అధికారులు రేష్మా ,రమేష్, ప్రవీణ్ , ఏపీఎం సాయన్న వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ వాహనాలను ఆకస్మిక తనిఖీలు


- **జిల్లా108 అంబులెన్స్‌లను ఆకస్మిక తనిఖీలు చేసిన రాష్ట్ర ఈఎంఆర్ఐ సంస్థ 108 వాహనాల తనిఖీ అధికారి వరప్రసాద్ రాజు**
- **సకాలంలో ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలి ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్**
- **క్షతగాత్రులను గోల్డెన్ అవర్ లోపు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలి: జిల్లా మేనేజర్ సునీల్ కుమార్**

**నారాయణపేట, ఆగస్టు6 (జనంసాక్షి):** జిల్లాలో 108 అంబులెన్సుల ద్వారా ప్రజలకు అత్యుత్తమ నాణ్యమైన వైద్య సేవలను అందించాలని, 108 అంబులెన్స్ స్టేట్ ఫ్లీట్ హెడ్ వరప్రసాద్ రాజు సిబ్బందికి సూచించారు. గురువారం నారాయణపేట జిల్లాలోని 108,102 అంబులెన్సులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్సుల్లో అందుబాటులో ఉన్న వివిధ రకాల వైద్య పరికరాల పనితీరు,మందుల నిల్వ, రికార్డుల నిర్వహణ,సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న అత్యవసర వైద్య సేవలను పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సహాయం అందేలా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అత్యవసర కాల్ వచ్చిన వెంటనే స్పందించి, క్షతగాత్రులు, రోగులను సకాలంలో సమీపంలోని ఆసుపత్రికి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఆస్పత్రి మీటింగ్ హాల్లో సిబ్బందికి తగిన సూచనలు సలహాలు చేశారు. అదేవిధంగా అంబులెన్సుల వాహనాల కండిషన్‌ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వాహనాల మెయింటెనెన్స్‌ను సక్రమంగా నిర్వహించాలని, ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు



తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ప్రోగ్రామ్ మేనేజర్ రవి, ఎగ్జిక్యూటివ్ ఉదయ్ కుమార్, సునీల్ కుమార్, 108,102 అంబులెన్స్ల సిబ్బంది పాల్గొన్నారు.

# గుండుమాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా విక్రమ్ రెడ్డి



**గుండుమాల్ ఆగస్టు 6(జనంసాక్షి):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గుండుమాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా విక్రమ్ రెడ్డి సుంకి రెడ్డిని మరోసారి నియమించారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. నారాయణపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె. ప్రశాంత్ రెడ్డి సిఫారసుతో కోడంగల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మండల, పట్టణ అధ్యక్షుల నియామకాలను ఆమోదించినట్లు పేర్కొన్నారు. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం మరియు ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని విక్రమ్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ విక్రమ్ రెడ్డి నాయకత్వంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు ఘనంగా సన్మానించి పూలమాలలతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**మల్దకల్, ఆగస్టు 6(జనంసాక్షి):** మండల పరిధిలోని కుర్తి రావులచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయ శంకర్ తన జీవితంలో మొత్తం కూడా తెలంగాణ విద్యార్థులు వారి భవిష్యత్తు గురించి ఆలోచించారని తెలంగాణ ఉద్యమంలో తొలిదశలోనూ మలి దశలోనూ చురుకుగా పాల్గొని తెలంగాణ సిద్ధాంతకర్తగా తెలంగాణ సాధనలో చాలా పాటు పడ్డారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గ్రామ సర్పంచ్ భగవంతు, ఉపాధ్యాయులు భాస్కర్ గౌడ్,రాజశేఖర్ రెడ్డి, బుచ్చన్న,దస్తగిరి,ఉపసర్పంచ్ దేవమ్మ,గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బ్యాగులు, బూట్ల పంపిణీ



**కొత్తపల్లి, ఆగస్టు6 (జనంసాక్షి):**
కొత్తపల్లి మండలంలోని బూనీడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్టూడెంట్ కిట్‌లో భాగంగా ఉచిత బ్యాగులు, షూలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్న రాణి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకొని కళాశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గ్రామ సర్పంచ్ పుష్ప శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, స్టూడెంట్ కిట్లు, షూలు తదితర సౌకర్యాలను కల్పిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అంజనిబాయి, నాగరాజు, మధుసూదన్ రెడ్డి, తిరుపతి, మోహన్ రెడ్డి, సంజీవ్ కుమార్, హేమలత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నీలిపల్లి గ్రామంలోకి ఆర్టీసీ బస్సు నడపాలి

- **పిడిఎస్యుజిల్లా అధ్యక్షుడు హరీష్**



**మల్దకల్, ఆగస్టు 6 (జనంసాక్షి):** మండల పరిధిలోని నీలిపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలలు,కళాశాలలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూదాదాపు కొన్ని సంవత్సరాలుగా గ్రామంలోకి ఆర్టీసీ బస్సు రాకపోవడంతో విద్యార్థులు ఉదయం,సాయంత్రం వేళల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని గురువారంనీలిపల్లి గ్రామ బస్ స్టేజ్ వద్ద గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు కలిసి శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు తరఫున సంబంధిత ఆర్టీసీ అధికారులను వెంటనే స్పందించి మల్దకల్ మండలం నీలిపల్లి గ్రామంలోకి ఆర్టీసీ బస్సును నడపాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**గండీడ్,ఆగస్టు 06 (జనంసాక్షి):**
తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయసాధనకు కృషి చేయాలని, మాజీ జెడ్పిటిసి, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ దొంగల సుజాత, అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని, గండీడ్ మండలంలోని కొమిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.

# ప్లాస్టిక్ కవర్లు వాడడం నిషేధించండి

- బట్ట కవర్లు వాడకాన్ని మొదలుపెట్టండి
- పర్యావరణాన్ని కాపాడుకుందాం
- కాలుష్యత్రాన్ని నిర్మూలిద్దాం
- ప్లాస్టిక్ నిషేధించాలని చిరు వ్యాపారులకు
- అవగాహన కల్పిస్తున్న సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



**సంగారెడ్డి, ఆగస్టు 06 (జనంసాక్షి):** ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి గురువారం సంగారెడ్డి కూరగాయల సంతలో కూరగాయల వ్యాపారస్తులకు బట్ట సంచులు వాడాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు ప్లాస్టిక్ కవర్లు వినియోగాన్ని నిర్మూలించాలని, బట్ట సంచులకు ప్రాధాన్యత ఇచ్చి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు ప్లాస్టిక్ కవర్లు వాడకం వలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్లాస్టిక్ వాడటం అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అన్నారు, ప్రతి ఒక్కరూ మార్కెట్‌కు వెళ్లేటప్పుడు చేతి సంచులు తీసుకువెళ్లాలని ఆయన సూచించారు కూరగాయల వ్యాపారులకు, కిరాణా, మటన్ చికెన్ వివిధ చిరు వ్యాపారస్తులు ప్లాస్టిక్ కవర్లను వాడకాన్ని నిర్మూలించి బట్ట కవర్లని వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ సేవలు చిరస్మరణీయం




**నర్సాపూర్, ఆగస్టు 6(జనంసాక్షి):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం పురపాలక సంఘం కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ చెరుకు సాయికుమార్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వైట్ల మధుసూదన్, వార్డు అధికారులు, పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.



# జయశంకర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్..

**పెద్ద శంకరంపేట, ఆగస్టు 6 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేట తాసిల్దార్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేశారు. తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య జయశంకర్ అందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నారాయణ ఎంపీడీవో క్రాంతి కుమార్, ఆర్ ఐ నాగరాజు. తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్తు షాక్‌తో యువకుడు మృతి



**తూప్రాన్, ఆగస్టు 6(జనంసాక్షి):** విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని నర్సంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది కుటుంబీకులు ఎస్ఐ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని నర్సంపల్లి శివార్లు గల జింక శ్రీనివాస్ కు సంబంధించిన వ్యవసాయ పొలం వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ప్రాథమిక సమాచారం ప్రకారం, నర్సంపల్లి గ్రామస్తుడు జింక నాగార్జున (28) యువకుడు పొలం వద్ద నేలపై పడివున్న విద్యుత్ వైరును కరెంటు లేదని భావించి పక్కకు తొలగించే ప్రయత్నం చేశాడు, ఈ క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న తూప్రాన్ ఎస్సై గంగరాజు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తూప్రాన్ కు తరలించారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నమని ఎస్సై తెలిపారు.

# సురక్షా కా తిరంగా కార్యక్రమంలో సైబర్ నేరాలపై అవగాహన

- రేగులపల్లిలో విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు



**బెజ్జంకి, ఆగస్టు 5 (జనంసాక్షి):** మండలంలోని రేవులపల్లి గ్రామంలో బుధవారం సెయింట్ విన్సెంట్ పల్లోటి హైస్కూల్ ఆడిటోరియంలో బెజ్జంకి ఎస్సై తోట తిరుపతి ఆధ్వర్యంలో సురక్షా కా తిరంగా- టువార్డ్స్ ఏ సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ అనే అంశంపై సైబర్ జాగృతి దివాస్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిద్దిపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్(సీఐ) విద్యాసాగర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు,ప్రజలకు పెట్టుబడులు (ఇన్వెస్ట్‌మెంట్),ట్రేడింగ్ పేరుతో జరుగుతున్న మోసాలు,వివిధ రకాల సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సురక్షిత డిజిటల్ వినియోగం గురించి అవగాహన కల్పించారు. అలాగే సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించి,మానవహారంగా నిలబడి సైబర్ భద్రత ప్రతిజ్ఞ చేయించి,సైబర్ భద్రతపై అవగాహన కల్పించే కరపత్రాలను పంపిణీ చేశారు. ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ యువత సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని, అపరిచిత లింకులు,యాప్‌లకు దూరంగా ఉండాలని కోరారు. ప్రభుత్వం, పోలీసు శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నవత, చంద్రమోహన్, పోలీసు సిబ్బంది, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ఫ్యూలా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటిది

- వెల్దుర్తిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**వెల్దుర్తి, ఆగస్టు 6 (జనంసాక్షి):** మండల కేంద్రమైన వెల్దుర్తిలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ దండం ఆదర్శ్ హాజరై గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా బిడ్డకు తల్లిపాలు అమృతం లాంటివని బిడ్డ పుట్టగానే ముర్రుపాలు తాగించినట్లయితే బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి భవిష్యత్తులో రోగాలు రాకుండా ఉంటాయని ఆయన అన్నారు గర్భిణీలందరూ అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారం తీసుకోవాలని ఆయన సూచించారు పౌష్టికాహారం తీసుకున్నట్లయితేనే పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా పుడతారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలతోపాటు అంగన్వాడీ టీచర్లు సావిత్రి గౌస్య మంగేశ్వరి దేవత నాగమణి పాల్గొన్నారు

# బెంగళూరులో జరిగే బిసి 11వ మహాసభకు బయలుదేరిన మెదక్ జిల్లా నాయకులు



**మెదక్ ఆగస్టు 6 (జనంసాక్షి):** బెంగళూరులో 11వ బీసీ మహా సభలకు బయలు దేరిన మెదక్ జిల్లా బీసీ నేతలు 07-08-2026 శుక్రవారం ఉదయం 10 గంటలకు జ్ఞాన జ్యోతి ఆడిటోరియం, బెంగళూరులో జరుగబోయే బీసీ 11వ మహా సభలకు మెదక్ జిల్లా సంక్షేమ సంగం అధ్యక్షులు నోముల శ్రీకాంత్, నియోజకవర్గం అధ్యక్షులు సాప రవి, మాజీ సర్పంచ్ దేవాగౌడ్,బీసీ నేతలు రమేష్, లక్ష్మయ్య, భీమయ్య తరలి వెళ్లారు.

# ఓటు ప్రాధాన్యతపై కళాజాత



**కొడిపల్లి, ఆగస్టు 06(జనంసాక్షి):** మెదక్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశానుసారంగ కొడిపల్లి మండలం కొట్టాల గ్రామం లో తెలంగాణ సాంస్కృతిక సారథి ఏడు మంది కళాకారులు, టీం లీడర్ కొమ్ముల శేఖర్ గౌడ్, ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ దగ్గర ఓటు ప్రాధాన్యత పై కళాజాత నిర్వహించడం జరిగింది. ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇన్‌సెన్సెంటివ్ రివిజన్) ప్రోగ్రాం ద్వారా ఓటు ఉన్న ప్రతి ఒక్కరు రెన్యుమ్నేషన్ ఫారం తప్పక తీసుకోవాలి, నింపాలి అందులో ఓటర్ లిస్ట్‌లో ఉన్న ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్, సీరియల్ నంబర్, నియోజక వర్గం సీరియల్ నంబర్, క్రమ సంఖ్య, తండ్రి పేరు, భర్త పేరు తదితర వివరాలు నమోదు చేయాలి. రోడ్ ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలి. హెల్మెట్ ధరించాలి, ఫోర్ వీలర్ అయితే సీట్ బెల్ట్ పెట్టుకోవాలి ట్రిబుల్ రైడింగ్ చేయొద్దు,ప్రతి బైక్ కి అన్ని కాగితాలు తప్పని సరిగా ఉంచుకోవాలి, తాగి డ్రైవింగ్ చేయరాదు అని తెలియచేయడం జరిగింది. బిఎల్‌వోలు 99% కంప్లీట్ ఐయింది అనిచెప్పారు. ఈ కార్యక్రమంలో కొట్టాల గ్రామ సర్పంచ్ సుమలత, గ్రామ పంచాయతీ సిబ్బంది, తెలంగాణ సామూస్కృతిక సారథి కళాకారులూ కొమ్ముల శేఖర్ గౌడ్, మదన్ సింగ్,రాజు నాయక్, మాధవి,కృష్ణ,భాస్కర్, బిక్షపతి, కళాకారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# 90 శాతం సబ్సిడీపై రైతులకు జిప్సం పంపిణీ

- జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్



**నర్సాపూర్, ఆగస్టు6(జనంసాక్షి):** రైతులకు 90 శాతం సబ్సిడీపై జిప్సం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి దేవ్‌కుమార్ మాట్లాడుతూ జిప్సం వినియోగంతో భూమిలో కాల్షియం, సల్ఫర్ వంటి పోషకాలు అందుబాటులోకి వచ్చి నేల సారవంతం అవుతుందని తెలిపారు. దీంతో పంటల దిగుబడితో పాటు నాణ్యత కూడా మెరుగుపడుతుందని వివరించారు. ముఖ్యంగా నల్ల నేలలు, చౌడు, సోడిక్ (ఉప్పు) నేలల సారాన్ని పెంచడంలో జిప్సం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. వ్యవసాయ శాఖ సూచించిన మోతాదులోనే జిప్సాన్ని వినియోగించాలని, పంట అవసరాలకు అనుగుణంగా శాస్త్రీయ సాగు విధానాలు పాటించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో నర్సాపూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి, మండల వ్యవసాయ అధికారిణి దీపిక, టెక్నికల్ వ్యవసాయ అధికారి యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజశేఖర్, దుర్గాప్రసాద్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

# 12వ జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు విజయవంతం చేయాలి

**అమరచింత, ఆగస్టు 6 (జనంసాక్షి):** పట్టణ కేంద్రంలోని ఆగస్టు 07న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అమరచింత చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 8:30 గంటలకు, చేనేత సహకార సంఘం కార్యాలయం నుండి పట్టణ ప్రధాన వీధుల గుండా చేనేత కార్మికులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించబడుతుంది.

కావున ఈ ర్యాలీ అనంతరం అమరచింత చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం చేత వయోవృద్ధ కు చేనేత కార్మికులకు సన్మాన కార్యక్రమం సహకార సంఘం భవన లో నిర్వహించబడుతుంది.

కావున చేనేత కార్మికులు, చేనేత బంధుమిత్రులు మరియు చేనేత అభిమానులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి.

## వనపర్తి టు తల్పునూర్

# బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**రేవల్లి, ఆగస్టు 06 (జనంసాక్షి):** రేవల్లి మండలం తల్పునూర్ గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేరింది. జిల్లా కేంద్రం వనపర్తికి వెళ్లడానికి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తుల సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి తక్షణమే స్పందించి బస్సు సౌకర్యం కల్పించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వనపర్తి జిల్లా కేంద్రం నుండి తలుపునూర్ గ్రామానికి టిజిఎస్ ఆర్టిసి బస్సు సర్వీసును ఏర్పాటు చేయించారు. గురువారం గ్రామంలోని బొడ్రాయి వద్ద గ్రామస్తులు ఆనందోత్సాహాల మధ్య ఆర్టీసీ బస్సును పూలతో అలంకరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి గోపాల్ పేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కే వెంకటేష్ మాట్లాడుతూ, "గ్రామస్తుల వినతి మేరకు ఎమ్మెల్యే వెంటనే బస్సు మంజూరు చేయించారు. త్వరలోనే తల్పునూర్ గ్రామం నుండి రేవల్లి మండల కేంద్రానికి కూడా బస్సు నడిచేలా ఏర్పాట్లు చేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, సర్పంచ్ పావని, ఉపసర్పంచ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగా సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ స్కూల్‌లను మెరుగుపరచాలి

**అమరచింత, ఆగస్టు 6(జనంసాక్షి):** మండలంలోని ఈర్లదిన్నె హై స్కూల్ ను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు స్కూల్‌ని సందర్శించి సర్వే చేయడం జరిగింది. ఈ సందర్బంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జీస్.గోపి మండల కార్యదర్శివర్గ సభ్యులు బి వెంకటేష్ టీ. రాఘవేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల ఎంత నిబద్ధతతో పని చేస్తుందో ప్రజలకు స్పష్టంగా కనబడుతుందని వారు అన్నారు . ప్రాథమిక పాఠశాలకి మూత్రశాలలు అవసరం ఉన్నవని కావున విద్యార్థులకు టీచర్స్ కు ఇబ్బంది గా ఉన్న కూడా చదువులు కొనసాగించడం జరుగుతుదని వెంటనే జిల్లా కలెక్టర్ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి స్పందించి అమరచింత లోని మండల విద్యారంగాని సమస్యలు మెరుగుపరచాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లోగ్రామ ప్రజలు సిపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయాలే సమాజ ప్రగతికి మార్గదర్శకం

- **గోపాలపేట జడ్‌పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి ఘనంగా నిర్వహణ**



**గోపాలపేట, ఆగస్టు 6(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ శ్రీ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గోపాలపేట జడ్‌పీహెచ్‌ఎస్ (బాలుర) పాఠశాలలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా స్మరించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు జయశంకర్ జీవిత విశేషాలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, పలువురు పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం అనంతరం ఆయన సేవలను కొనియాడుతూ సభ నిర్వహించారు.

# కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**కొత్తపల్లి, ఆగస్టు6 (జనంసాక్షి):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం కొత్తపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహ సీల్దార్ జయ రాములు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి జయశంకర్ అందించిన సిద్ధాంతపరమైన మార్గ దర్శకత్వం భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.

# పండుగ సాయన్న విగ్రహం తొలగింపు...తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆగ్రహం





**లింగాల ఆగస్ట్ 06(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట తాలూకా, లింగాల మండలంలో ప్రజా వీరుడు పండుగ సాయన్న జయంతి సందర్భంగా ఆగస్టు 8న ఏర్పాటు చేయనున్న విగ్రహాన్ని పోలీసులు తొలగించడం అత్యంత బాధాకరమైన, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమైన చర్య అని తెలంగాణ ముదిరాజ్ సంఘం తీవ్రంగా ఖండించి దీక్షకు దిగారు. పండుగ సాయన్న కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదని, బహుజన, బీసీ, ముదిరాజ్ సమాజ ఆత్మగౌరవానికి ప్రతీక అని సంఘం పేర్కొంది. అలాంటి మహనీయుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని అడ్డుకోవడం ద్వారా లక్షలాది మంది ప్రజల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేసింది.
ప్రభుత్వం ఈ ఘటనపై వెంటనే స్పందించి, అదే స్థలంలో పండుగ సాయన్న విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేసేందుకు తక్షణమే అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేసింది. అలాగే విగ్రహం తొలగింపుకు బాధ్యులైన అధికారులపై సమగ్ర విచారణ జరిపి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ ఘటన నేపథ్యంలో ముదిరాజ్ సంఘం నాయకులను ముందుగా పోలీస్ లు అదుపులోకి తీసుకున్న వారిని వెంటనే విడుదల చేయాలని కూడా డిమైడ్ చేసారు. పండుగ సాయన్న చరిత్ర, త్యాగాలు, అణగారిన వర్గాల కోసం చేసిన పోరాటాన్ని ఎవరూ చెరిపివేయలేరని, ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ ఉద్యమాన్ని మరింత బలోపేతంగా కొనసాగిస్తామని తెలంగాణ ముదిరాజ్ సంఘం నాయకులు జిల్లా నాయకులు మండల స్థాయి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాకులు నిరంజన్, వెంకటయ్య,తాలుక నాయకులు మల్లేష్, పర్వతాలు, పందు, శ్రీశైలం, శ్రీను, మండల అధ్యక్షులు సత్యం, లింగస్వామి, శ్రీను, సలేశ్వరం, సైదులు, శివ,మల్లయ్య, చెన్నయ్య పాల్గొన్నారు

# అచ్చంపేట తాలూకా టిడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షుడిగా బింపాకుల జంగయ్య

- **ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో ఏకగ్రీవ నియామకం జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం**
- **టిడబ్ల్యూజెఎఫ్ అచ్చంపేట తాలూకా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బింపాకుల జంగయ్య**



**అమ్రాబాద్, ఆగస్టు 05 (జనంసాక్షి):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) అచ్చంపేట తాలూకా అధ్యక్షుడిగా ఉప్పునుంతల మండలానికి చెందిన మెట్రో ఈవినింగ్ రిపోర్టర్ బింపాకుల జంగయ్య ఏకగ్రీవంగా నియమితులయ్యారు. అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ చింకరహోల్ ఫారెస్ట్ పరిధిలో గురువారం నిర్వహించిన టిడబ్ల్యూజెఎఫ్ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ, జిల్లా నాయకుల సమక్షంలో జంగయ్యకు నియామక పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం అచ్చంపేట తాలూకా నూతన కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా సయ్యద్ షికిల్, శేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఎన్. ఆంజనేయులు, కోశాధికారిగా, సలహాదారులుగా పలువురిని నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి హక్కుల పరిరక్షణకు నూతన కమిటీ సమష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు. నూతన అధ్యక్షుడు బింపాకుల జంగయ్య మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం, వృత్తి హక్కుల పరిరక్షణ కోసం నిబద్ధతతో పనిచేస్తాన న్నారు. తాలూకా పరిధిలోని జర్నలిస్టులందరినీ ఐక్యంగా తీసుకెళ్లి వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఫెడరేషన్ బలోపేతానికి ప్రతి ఒక్కరి సహకారంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు చక్కర రామచంద్రయ్య, జిల్లా అధ్యక్షులు పరిపూర్ణం, ప్రధాన కార్య దర్శి సయ్యద్ షఫి, నాయకులు చారగొండ వెంకటేష్, కోశాధికారి బాదం పరమేష్, నవీన్‌తో పాటు ఉమ్మడి జిల్లా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిజి సిపిగెట్-2026లో పాలెం ఎస్ వీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థికి 110వ రాష్ట్ర ర్యాంకు

- **ఎం.ఎస్‌సి. భౌతిక శాస్త్రం ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటిన పనుగంటి బాలరాజు**



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగష్టు 6(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి) విద్యార్థి తెలంగాణ కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రవేశ పరీక్ష లో విశేష ప్రతిభ కనబరిచాడు. కళాశాలలో బి.ఎస్‌సి. పూర్తి చేసిన పనుగంటి బాలరాజు ఎం.ఎస్‌సి. భౌతిక శాస్త్రం (ఫిజిక్స్) విభాగ ప్రవేశ పరీక్షలో 110వ రాష్ట్ర ర్యాంకు సాధించి కళాశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాడు. విద్యార్థి హాల్‌టికెట్ నంబర్ 69158 280067. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాములు బాలరాజును అభినందించారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యా ర్థులు కూడా రాష్ట్రస్థాయి పోటీ పరీక్షల్లో అద్భుత విజయాలు సాధించగలరని ఈ ఫలితం నిరూపించిందన్నారు. ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించి కళాశాలకు, జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.భౌతిక శాస్త్ర విభాగ అధ్యాపకులు బి. వెంకటేష్ మాట్లాడుతూ, బాలరాజు సాధించిన రాష్ట్ర ర్యాంకు కళాశాల విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. లక్ష్యసాధన కోసం నిరంతర కృషి, పట్టుదల తో ముందుకు సాగితే విజయాలు తప్పక సొంతమవుతాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థి సాధించిన ఈ ఘన విజయంపై కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బం ది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ విజయం కళాశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనమని పేర్కొంటూ, రానున్న రోజుల్లో మరిన్ని రాష్ట్రస్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఖో-ఖో శిక్షణకు కోచ్ గా ఎంపికైన మామిళ్ళపల్లి రవికుమార్



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 6(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం, కారువంగ గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి రవికుమార్ జాతీయస్థాయిలో నిర్వహించిన నేతాజీ సుభాష్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ ఖో-ఖో శిక్షణ ఎంపికల్లో తెలంగాణ రాష్ట్రంనుంచి నలుగురిలో ఒకరిగా ఎంపిక అయ్యారు.ప్రస్తుతం ఆయన బెంగళూరులోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఖో-ఖో కోచ్ శిక్షణను అభ్యసిస్తున్నారు.రవికుమార్ గతంలో తెలంగాణ రాష్ట్రానికి ఖో-ఖో క్రీడల్లో ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ మోడల్ స్కూల్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గా విధులు నిర్వహిస్తూ, విద్యార్థులకు ఖో-ఖో ఆటలో శిక్షణతో పాటు క్రమశిక్షణను అలవర్చుతూ, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్షుడు సీర్నం నిరంజన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సామ రమేష్, నాగర్ కర్నూల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మురళి, జిల్లా కు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఆగస్టు 10 జైల్ భరోను విజయవంతం చేయాలి

• సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాస్




**తెలకపల్లి, ఆగస్టు 06, (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న చేపట్టనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి సదస్సులో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు సూచించిన కనీస వేతనం రూ.26 వేలును అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలను క్రమంగా తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నందిపేట భాస్కర్, డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపూర్ మధు, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి లింగుస్వామి, ఆశా వర్కర్ పుష్ప, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు అక్బరి, సుధాకర్, లక్ష్మయ్య, హమాలి యూనియన్ నాయకుడు చిన్నయ్య, యాదయ్య, గ్రామ పంచాయతీ కార్మికులు, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# నేరం చేసిన వారికి శిక్ష తప్పదు

**మద్దూర్, ఆగస్టు6 (జనంసాక్షి)**

మద్దూర్ పోలీస్ స్టేషన్‌లో 2018లో నమోదైన ఓ క్రిమినల్ కేసులో నిందితులకు కోస్గి గౌరవ న్యాయస్థానం శిక్షవిధిస్తూ తీర్పు వెలువరించిందని కోస్గి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ. సైదులు తెలిపారు. ఈ కేసులో గాలెం నర్సింహులు, గాలెం తిరుపతయ్య అనే ఇద్దరు నిందితులు ఫిర్యాదుదారుడిపై రాళ్లతో దాడి చేసినట్లు కోర్టు నిర్ధారించింది. దీంతో కోస్గి జూనియర్ సివిల్ జడ్జి వద్లూరి సుష్మిత ఇద్దరు నిందితులకు ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున జరిమానా విధించారు. అలాగే గాయపడిన బాధితుడు గూడెపల్లి రాములకు రూ.20,000 పరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది.

ఈ కేసులో సమర్థవంతంగా వాదనలు వినిపించిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభినయ్, దర్యాప్తు అధికారి అప్పటి మద్దూర్ ఎస్ఐ బి. నరేష్, ప్రస్తుత మద్దూర్ ఎస్‌హెచ్ఓ ఎ. విజయ్ కుమార్, కోర్టు విధులు నిర్వహించిన సీడీవో పీసీ టి. చంద్రశేఖర్ రెడ్డి సేవలను కోస్గి సీఐ ఎ. సైదులు అభినందించారు.

ఈ సందర్భంగా సీఐ ఎ. సైదులు మాట్లాడుతూ, నేరాలకు పాల్పడిన వారికి చట్టప్రకారం శిక్ష తప్పదని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి నేర సమాచారమైనా వెంటనే పోలీసులకు అందించి శాంతిభద్రతల పరిరక్షణలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్

• కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 6(జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండుతో కలిసి హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను చారిత్రక, సామాజిక, ఆర్థిక ఆధారాలతో ప్రపంచానికి



వివరించిన దార్శనికుడు జయశంకర్ అని కొనియాడారు. విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, ఉద్యమకారుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

**అదనపు కలెక్టర్ సంగీత మాట్లాడుతూ...** జయశంకర్ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహా మేధావి అని పేర్కొన్నారు. ఆయన రచనలు, ఉపన్యాసాలు, పరిశోధనలు తెలంగాణ ఉద్యమానికి అపారమైన



మేధోబలాన్ని అందించాయని తెలిపారు.

**అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ...** జయశంకర్ చూపిన విలువలు, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జగదీష్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు మద్దూర్ విద్యార్థుల ఎంపిక



**మద్దూర్, ఆగస్టు6 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా స్థాయిలో నిర్వహించిన కిడ్స్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మద్దూర్‌కు చెందిన విద్యార్థులు సంపత్, బాల్‌రాజు తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చెన్నారం వెంకటప్ప తెలిపారు.

ఈ నెల 1న 5వ జాతీయ జావెలిన్ డే సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో వీరు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 7, 8 తేదీల్లో హనుమకొండ జిల్లా వరంగల్‌లో జరగనున్నాయని ఆయన తెలిపారు.

విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆలేరు పాఠశాల విద్యార్థుల ఎంపిక



**తెలకపల్లి, ఆగస్టు 06, (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో జూలై 19న నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన మండల పరిధిలోని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి నరహరి ఫిజికల్ డైరెక్టర్ బాలయ్య గురువారం తెలిపారు. పదో తరగతి విద్యార్థి ఆర్. ఎల్లస్వామి అండర్-16 బాలుర జావెలిన్ త్రో విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ఎనిమిదో తరగతి విద్యార్థిని జి. మమత అండర్-12 బాలికల షాట్‌పుట్ విభాగంలో ప్రతిభ కనబరిచింది. అలాగే ఏడో తరగతి విద్యార్థినులు తగిలి తేజశ్రీ, ఎం. నిక్షిత అండర్-12 బాలికల 60 మీటర్ల పరుగు పందెంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. ఈ నెల 7, 8 తేదీల్లో హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ సర్పంచ్ తగిలి ఆనంద్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ శ్రీమతి అమృతమ్మ, గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు

# చిన్నారుల హక్కులు-రక్షణకు న్యాయ అవగాహన అవసరం

**గట్టు,ఆగస్టు 6 (జనంసాక్షి);** జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో నేడు జడ్.పి. హై స్కూల్, అరగిద్ద గ్రామం, ఘట్టు మండలంలో ప్రత్యేక న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. జాతీయ న్యాయ సేవా సంస్థ అమలు చేస్తున్న చిన్నారుల సంక్షేమం మరియు రక్షణకు సంబంధించిన పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీ బి. శ్రీనివాసులు ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఆయన చిన్నారులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, నల్సా ద్వారా అందించే ఉచిత న్యాయ సహాయం, పోక్సో చట్టం-2012 (ఫోక్సో యాక్ట్), బాల్య వివాహాల నిషేధ చట్టం--2006, బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం, విద్యా హక్కు చట్టం2009 జువెనైల్ జస్టిస్ పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం-2015 అలాగే చిన్నారుల రక్షణకు సంబంధించిన ఇతర ముఖ్యమైన చట్టాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి చిన్నారి సురక్షితమైన, హింస రహిత వాతావరణంలో జీవించే హక్కు కలిగి ఉన్నారని పేర్కొన్నారు. చిన్నారులు శారీరక, మానసిక లేదా లైంగిక వేధింపులకు గురైనప్పుడు వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం




అందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించాలని, అలాగే ఉచిత న్యాయ సహాయం అవసరమైన ప్రతి ఒక్కరూ నల్సా టోల్ ఫ్రీ నంబర్ 15100 ద్వారా న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు సోషల్ మీడియా మరియు ఇంటర్నెట్‌ను బాధ్యతాయుతంగా వినియోగించాలని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోకూడదని, సైబర్ మోసాలు, ఆన్‌లైన్ వేధింపులు, ఫేక్ అకౌంట్లు మరియు డిజిటల్ బ్లాక్‌మెయిల్ వంటి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదే విధంగా ప్రతి పాఠశాలలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలు ఫిర్యాదు వ్యవస్థ గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన పాఠశాలల్లో సురక్షిత వాతావరణం కల్పించడం మానసిక ఆరోగ్యంపై కౌన్సెలింగ్ మరియు చిన్నారుల హక్కుల పరిరక్షణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,



ప్రభుత్వ శాఖలు, సమాజం సమిష్టిగా బాధ్యత వహించాల్సిన అవసరం గురించి వివరించారు.

**జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి సునంద మాట్లాడుతూ...**

ప్రభుత్వం అమలు చేస్తున్న బాలల సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన చిన్నారి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యతో పాటు భద్రత, ఆరోగ్యం, పోషకాహారం, సమగ్ర అభివృద్ధి ప్రతి చిన్నారి హక్కులని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి. నరసింహ, పాఠశాల, ప్రధానోపాధ్యాయులు శ్రీ జహీర్ బేగ్, శ్రీమతి లక్ష్మీదేవి,భరోసా సెంటర్ సభ్యురాలు శ్రీమతి శ్రీవంతి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం



**ధన్వాడ, ఆగస్టు 6 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం (ఎంఆర్‌సీ)లో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను మండల విద్యాధికారి శ్రీమతి ఎం. గాయత్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం. గాయత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జీవితం, సిద్ధాంతాలు, తెలంగాణ పట్ల ఆయనకున్న అంకితభావం నేటి తరానికి ఆదర్శప్రాయమని ఆమె పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు, యువత తెలంగాణ ప్రగతిలో భాగస్వాములు కావాలని సూచించారు.

కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది నీరటి రాఘవేందర్ నాయుడు, ప్రత్యేక విద్య ఉపాధ్యాయుడు జి. రాకేష్, సీఆర్పీ ఎం. నారాయణ, ఐఈఆర్పీ శ్యాంప్రసాద్, పీటీఐ నారాయణాచారి, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న జైల్ భరో విజయవంతం చేద్దాం

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి



**జడ్చర్ల, ఆగస్టు 6 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న మహబూబ్ నగర్ లో నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి పిలుపునిచ్చారు. గురువారం జడ్చర్లలో మున్సిపల్ పట్టణ కమిటీ అధ్యక్షురాలు ఇందిరమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా 29 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ తెచ్చిన 4 లేబర్ కోడ్లను, రైతు వ్యతిరేక విధానాలను కేంద్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని కోరారు. సమావేశానంతరం మున్సిపల్ కమిషనర్ గిరీష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. 2012-14 మధ్యకాలపు ఈపీఎఫ్ సమస్యను పరిష్కరించాలని, శానిటేషన్ కార్మికులకు నివాస ప్రాంతాల దగ్గరే పని కల్పించాలని, సర్క్యులర్ ప్రకారం డ్రెస్సులు, సబ్బులు, నూనెలు, పనిముట్లు అందించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఆకుల వెంకటేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి తెలుగు సత్తయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి భాగి కృష్ణయ్య, మున్సిపల్ యూనియన్ నాయకులు విద్యాసాగర్, అలివేల స్వరూప, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించిన రెవెన్యూ అధికారులు



**మద్దూరు, ఆగస్టు 6 (జనంసాక్షి):** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతిని పురస్కరించుకుని మద్దూరు తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహేష్ గౌడ్, ఆర్ఐ గోపాలరావు, సీనియర్ అసిస్టెంట్ అమరేందర్ శెట్టి మాట్లాడుతూ, తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులర్పించారు.

# అడ్డాకుల మండల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ.జి. మధుసూదన్ రెడ్డి







**అడ్డాకుల, ఆగస్టు 6(జనంసాక్షి):** అడ్డాకుల మండల కేంద్రంలోని రైతు వేదికలో అడ్డాకుల మండల సర్వసభ్య (జనరల్ బాడీ) సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ. జి. మధుసూదన్ రెడ్డి పాల్గొని అన్ని ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, వ్యవసాయం, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, విద్య, వైద్య ఆరోగ్యం, విద్యుత్, హౌసింగ్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, పశు సంవర్ధక, ఆర్అండ్‌బీ, ఉద్యానవన, ఇరిగేషన్, ఫారెస్ట్, వెటర్నరీ తదితర శాఖల అధికారులు తమ శాఖల పురోగతిని ఎమ్మెల్యే వివరించారు.

అనంతరంఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యానికి తావు లేకుండా, జవాబుదారీతనంతో పనిచేయాలని ఆదేశించారు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సర్పంచులతో సమన్వయం పెంచి గ్రామస్థాయిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ శ్రీ కొత్తపల్లి జయ శంకర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అనంతరం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.

# మర్లబాయితండాలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులు



**మిడ్జిల్, ఆగస్టు 6(జనంసాక్షి):**
తండాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మరల బాయ్ తండ గ్రామ సర్పంచి రాజు నాయక్. అన్నారు గురు గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌస్. నాయకులతో, కలిసి నిర్మాణ పనులకు. శంకుస్థాపన చేశారు.. ఈ నాయకులు మాట్లాడుతూ, తండా వాసుల దశాబ్దాల రోడ్డు కష్టాలు తీరబోతున్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అల్వాల్ రెడ్డి. మిడ్జిల్ సర్పంచ్ ఎడ్ల శంకర్. మాజీ సర్పంచ్ సాయిలు. ఉప సర్పంచ్, శ్రీను నాయక్. పంచాయతీ కార్యదర్శి శైలజ. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నరేందర్ రెడ్డి. మాజీ ఎంపిటిసి సంపత్ కుమార్. ఉస్మాన్. గోదా కృష్ణ. పసుల శివ, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు ప పాల్గొన్నారు.

# ఓటు వేయలేదని బిల్లు ఆపారా?

**అయిజ,జులై 6(జనంసాక్షి):** ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి బిల్లును స్థానిక నాయకులు కక్షపూరితంగా ఆపుతున్నారని ఓ బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది. జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం టి.టి.దొడ్డి గ్రామానికి చెందిన గోవిందమ్మకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. అయితే గత 6 నెలలుగా బిల్లు విడుదల చేయడం లేదని ఆమె కుమారుడు టి. భీమేష్ తెలిపారు. గ్రామ సర్పంచ్ ఎద్దుల రాముడు, అయిజ ఎంపీడీఓ ఇద్దరూ కలిసి బిల్లును అడ్డుకుంటున్నారని ఆరోపించారు. "సర్పంచ్ గ్రామ ఎన్నికల్లో మాకు ఓటు వేయలేదనే కక్షతో మా అమ్మ బిల్లును పెట్టడం లేదు" అని భీమేష్ వాపోయారు. అధికారుల చుట్టూ ప్రదక్షిణలు. బిల్లు కోసం ఎంపీడీఓ ఆఫీస్, కలెక్టరేట్ చుట్టూ గత ఆరు నెలలుగా ప్రతిరోజు తిరుగుతున్నామని, అయినా ఎటువంటి ఫలితం లేదని బాధిత కుటుంబం తెలిపింది. కలెక్టరేట్‌కు బయలుదేరిన కుటుంబం న్యాయం జరగకపోవడంతో విసిగిపోయిన కుటుంబ సభ్యులు గద్వాల్ కలెక్టరేట్ కు వచ్చి ఆత్మహత్యకు సిద్ధమని వాపోయారు. వెంటనే న్యాయం చేసి బిల్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# కాట్రియాల్ జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు యాంటీడ్రగ్ పై అవగాహన సదస్సు

- మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనీ విద్యార్థులకు పోలీసుల పిలుపు



**రామాయంపేట, ఆగస్టు 6 (జనంసాక్షి):**
రామాయంపేట మండలం కాట్రియాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో రామాయంపేట పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం మాదకద్రవ్యాల (డ్రగ్స్) వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థుల్లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు రమేష్ ,నరసింహగౌడ్ మాట్లాడుతూ, డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసిక, ఆర్థిక, సామాజికంగా తీవ్ర నష్టం కలుగుతుందని వివరించారు. మత్తు వ్యసనాలకు బానిసైతే విద్య, కుటుంబం, భవిష్యత్తు దెబ్బతింటాయని, చట్టపరంగా కూడా కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. విద్యార్థులు చెడు స్నేహాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ విద్య, క్రీడలు, అనంతరం విద్యార్థులతో "డ్రగ్స్‌కు దూరంగా ఉంటాం.. ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తాం" అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గాలయ్య ,ఉపాధ్యాయులు గణేష్, శ్రీనివాస్, శంకర్, మహేందర్,గోపాల్, శ్యాంసుందర్, ఉమా మహేశ్వర్ గౌడ్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ ప్రణతి,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లే స్కూల్ నుంచి బయటకు వెళ్లి.. చెరువులో పడి బాలుడి మృతి

- తెల్లాపూర్‌లో విషాదం.. యాజమాన్య నిర్లక్ష్యంపై ఆరోపణలు
- విద్యాశాఖ పర్యవేక్షణపైనా ప్రశ్నలు..

**రామచంద్రాపురం,ఆగస్టు 6(జనంసాక్షి):**
ప్లే స్కూల్ నిర్వాహకుల నిర్లక్ష్యానికి ఓ చిన్నారి బలయ్యాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండల పరిధిలోని తెల్లాపూర్‌లో ప్లే స్కూల్‌లో చదువుతున్న ఆరేళ్ల షణ్ముక్ సమీపంలోని చెరువులో పడి మృతి చెందాడు. పాఠశాలలో బోనాల వేడుకలు జరుగుతున్న సమయంలో బాలుడు బయటకు వెళ్లినట్లు సమాచారం.

పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం.. బాలుడి తండ్రి ఉదయ్‌కిరణ్ ఉదయం షణ్ముక్‌ను శ్రీకర ప్లే స్కూల్‌లో దింపి వెళ్లారు. ప్లే స్కూల్ చెరువుకు సమీపంలోనే ఉంది. వేడుకలు జరుగుతున్న సమయంలో బాలుడు పాఠశాల ప్రాంగణం నుంచి బయటకు వెళ్లి చెరువులో పడినట్లు తెలుస్తోంది.







**పర్యవేక్షణ ఏదీ?**

ఆరేళ్ల బాలుడు స్కూల్ నుంచి బయటకు వెళ్లేంత వరకు సిబ్బంది గుర్తించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చిన్నారుల భద్రతకు తగిన సిబ్బందిని ఏర్పాటు చేశారా? పాఠశాల ప్రవేశ, నిష్క్రమణ మార్గాల వద్ద పర్యవేక్షణ ఉందా? అనే అంశాలపై పోలీసులు దృష్టి సారించారు.

**విద్యాశాఖ అధికారుల తనిఖీలు జరిగాయా?**

చెరువు పక్కనే ప్లే స్కూల్ కొనసాగుతున్నప్పటికీ చిన్నారుల భద్రతకు సంబంధించి తగిన ఏర్పాట్లు ఉన్నాయా? సంబంధిత విద్యాశాఖ అధికారులు, ఎంఈఓ పాఠశాలను గతంలో తనిఖీ చేశారా? భద్రతా ప్రమాణాలను పరిశీలించారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్లే స్కూళ్లపై క్రమం తప్పని తనిఖీలు, పర్యవేక్షణ లేకపోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కేసు నమోదు**

బాలుడు చెరువులో పడిన సమాచారం అందుకున్న కొల్లూరు సిఐ సైదిరెడ్డి అతని సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్కూల్ యాజమాన్యం, సిబ్బంది నిర్లక్ష్యం ఏమైనా ఉందా? విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణలో లోపం జరిగిందా? అనే అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడికానున్నాయి.

# సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం కోసం కలెక్టర్ దృష్టికి

- జిల్లా విద్యాధికారిణి రోహిణి
- "జనం సాక్షి" కథనాలతో న్యాల్ కల్ కస్తూర్బాను తనిఖీ చేసిన డీఈఓ

**న్యాల్‌కల్, ఆగస్టు 06, (జనంసాక్షి) :** ఆగస్టు 01న, "కంపు కొడుతున్న న్యాల్ కల్ కస్తూర్బా గురుకులం"..! ఆగస్టు 02న, "కారంపొడే దిక్కు"..! "న్యాల్ కల్ కస్తూర్బా గురుకులంలో నిర్వాకం".. శీర్షికన ప్రచురించిన రెండు వేరు వేరు.."జనం సాక్షి" కథనాలకు జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, జిల్లా విద్యాధికారిణి రోహిణి, ఉమ్మడి జిల్లా జోనల్ ఫుడ్ ఇన్స్ స్పెక్టర్ అమృతలు స్పందించిన విషయం పాఠకులకు తెలిసిందే. కలెక్టర్ ఆదేశం మేరకు తాజాగా.. జిల్లా విద్యాధికారిణి రోహిణి, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలల జీసీడీఓ సునీత ఖన్నతో కలిసి గురువారం సాయంత్రం న్యాల్‌కల్‌లోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**సెప్టింగ్ ట్యాంక్ నిర్మాణం కోసం కలెక్టర్ కు నివేదిక..... జిల్లా విద్యాధికారి రోహిణి**

స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం, పారిశుద్ధ్యం, తదితర సమస్యల శాశ్వత పరిష్కారం కోసం త్వరలోనే కలెక్టర్ నివేదికను పంపనున్న. ఈ డబ్ల్యూ ఐ డి సీ ఏఈ తో చర్చించి అతి త్వరలోనే శాశ్వత పరిష్కారం కోసం కలెక్టర్ దృష్టికి నివేదికను పంపుతాం.. ప్రస్తుతానికి బాలికలు అపరిశుభ్రత నుండి సమస్యలు తలెత్తకుండా అతి త్వరలోనే తాత్కాలిక మరమ్మతులు చేపడతాం. మెనూ ప్రకారం అల్పాహారాన్ని అందించాలని, తప్పనిసరిగా ఉపాధ్యాయ సిబ్బంది విధిగా హాజరు కావాలని, గురుకుల ఆవరణ, పరిసర ప్రాంతాల్లో శుభ్రత ఉండేలా దృష్టి సారించాలని ఆదేశించారు.



నాణ్యత ప్రమాణాలు, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించి, బాలికలు ఆరోగ్యంతో ఉండేలా దృష్టి సారించాలని, అనారోగ్యాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పలు తరగతి గదుల్లో డిజిటల్ క్లాసుల నిర్వహణ, వంటగది, వంట సామాగ్రి నిలువ చేసే గది, పాఠశాల ఆవరణను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలలో సమ కోరుతున్న సౌకర్యాలు, విద్యా బోధనను బాలికలకు అడిగి తెలుసుకున్నారు.

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు సంక్షేమ పథకాలు భరోసా
- మున్సిపల్ ఛైర్‌పర్సన్ వాకిటి మానస
- మంత్రి శ్రీహరి ఆదేశాలతో లబ్ధిదారులకు అందిన చెక్కులు

**మక్తల్ ఆగస్టు 06, (జనంసాక్షి):** మక్తల్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం కల్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. మక్తల్ పట్టణానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ వాకిటి మానస హనుమంతు గచెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ వాకిటి మానస మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు సంక్షేమ పథకాలు కొండంత అండగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రతి అర్హులైన కుటుంబానికి సంక్షేమ ఫలాలు సమర్థవంతంగా అందేలా మంత్రి డా. వాకిటి శ్రీహరి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ప్రక్రియను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. నేడు మంత్రి మక్తల్‌లో అందుబాటులో లేకపోయినప్పటికీ ఎట్టి పరిస్థితుల్లోనూ



లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ ఆగకూడదు, మీరు వెళ్లి లబ్ధిదారులకు చెక్కులు అందజేయండి అని ఆదేశించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి నేతృత్వంలో పనిచేయడం తమకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.

?ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ కుమార్, మాజీ జడ్పీటీసీ జి. లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ ఛైర్మన్ గణేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు కట్టా సురేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఏఎంసీ డైరెక్టర్లు, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్‌ల హక్కుల సాధనకు జయశంకర్ స్ఫూర్తితో ఉద్యమించాలి

## రూ.5 వేల గౌరవ వేతనం, శిలాఫలకాలపై పేర్లకు ప్రభుత్వం ఆమోదం తెలపాలి: ఉపసర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్

**అచ్చంపేట, ఆగస్టు 6 (జనంసాక్షి):** గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపసర్పంచ్‌లకు తగిన గుర్తింపు, హక్కులు కల్పించే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ఐక్యంగా పోరాడాలని ఉపసర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్ పిలుపునిచ్చారు.

గురువారం అచ్చంపేట పట్టణంలోని శాంసన్ ఫంక్షన్ హాల్‌లో ఉపసర్పంచ్‌ల ఫోరం అచ్చంపేట నియోజకవర్గ అధ్యక్షుడు మాదంశెట్టి తిరుపతయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ఉపసర్పంచ్‌ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశానికి ముందు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బొట్ల కార్తీక్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నప్పటికీ, వారికి తగిన గౌరవం, ప్రోత్సాహం లభించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపసర్పంచ్‌లకు నెలకు రూ. 5 వేల గౌరవ వేతనం, వార్డు సభ్యులకు రూ. 3 వేల గౌరవ వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

గ్రామాల్లో ప్రభుత్వ నిధులతో చేపట్టే అభివృద్ధి పనుల శిలాఫలకాలపై సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ పేరు కూడా తప్పనిసరిగా పొందుపరచాలని కోరారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఉపసర్పంచ్‌లకు



స్పష్టమైన అధికారాలు, గౌరవప్రదమైన గుర్తింపు కల్పించడం అవసరమని పేర్కొన్నారు. హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉపసర్పంచ్‌లు ఐక్యంగా పనిచేయాలని, అవసరమైతే ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

సమావేశంలో ఉపసర్పంచ్‌ల సమస్యలు, గ్రామ పంచాయతీల్లో ఎదురవుతున్న పరిపాలనా ఇబ్బందులు, స్థానిక సంస్థల బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. వివిధ మండలాల నుంచి వచ్చిన ఉపసర్పంచ్‌లు తమ సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల ఫోరం నాగర్‌కర్నూలు జిల్లా అధ్యక్షుడు వారణాసి శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ జలీల్, అచ్చంపేట తాలూకా గౌరవ అధ్యక్షుడు వరికుప్పల నిరంజన్, తాలూకా మండల అధ్యక్షులు బొల్లంపల్లి రమేష్, వీరస్వామి, నరసింహ, భాస్కర్‌తో పాటు అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలు, గ్రామాలకు చెందిన ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.

# కొడంగల్ నియోజకవర్గ వ్యవసాయ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు నిపుణుల బృందం పర్యటన



**మద్దూరు, ఆగస్టు6 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గ వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్ అభివృద్ధి ప్రణాళిక రూపొందించేందుకు బహుళ శాఖల నిపుణుల బృందం గురువారం కోస్గి డివిజన్‌లోని కోస్గి, గుండుమాల్, కొత్తపల్లి, మద్దూరు మండలాల్లో పర్యటించింది. ఈ సందర్భంగా రైతులతో సమావేశమైన కమిటీ సోలార్ ఫెన్సింగ్, డ్రిప్, స్ప్రింక్లర్ సబ్సిడీలు, కోల్డ్ స్టోరేజ్‌లు, వ్యవసాయ గిడ్డంగులు, డెయిరీ యూనిట్లు, కస్టమ్ హైరింగ్ సెంటర్లు తదితర అవసరాలపై రైతుల సూచనలు స్వీకరించింది. ఈ సూచనలను అభివృద్ధి ప్రణాళికలో పరిగణనలోకి తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత లాంగ్‌టర్మ్ కోచింగ్ సద్వినియోగం చేసుకోండి

**కుటుంబ వార్షిక ఆదాయం:** గ్రామీణ ప్రాంతం రూ. 1.50 లక్షలలోపు, పట్టణ ప్రాంతం రూ. 2 లక్షలలోపు ఉండాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: 07-08-2026

**వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు....**

www.tgbcstudycircle.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. మరిన్ని వివరాలకు 08455-277015, 9494390803 నంబర్లను లేదా బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయం, వెలుగు ఆఫీస్ క్యాంపస్, బైపాస్ రోడ్, సంగారెడ్డిని కార్యాలయ వేళల్లో సంప్రదించాలని సూచించారు.

# మైనర్లు వాహనాలు నడిపితే రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు జరిమానా

- వీరాపూర్ గ్రామసభలో కీలక తీర్మానం

**బెజ్జంకి, ఆగస్టు 6(జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం వీరాపూర్ గ్రామ గ్రామ సర్పంచ్ చిలుముల సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో మైనర్ బాలురు ద్విచక్ర వాహనాలు నడపడంపై కీలక తీర్మానం చేశారు.గ్రామంలో 18 సంవత్సరాల లోపు మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపినా,ర్యాష్ డ్రైవింగ్ చేసినా రూ. 2,000 నుంచి రూ. 5,000 వరకు జరిమానా విధించాలని గ్రామసభ ఏకగ్రీవంగా నిర్ణయించింది అనీ తెలిపారు.సర్పంచ్ చిలుముల సతీష్ మాట్లాడుతూ ఇటీవల మైనర్లు వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామసభలో పేర్కొన్నారు.ఇతర గ్రామాలలో నుండి కూడా తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,నిబంధనలు ఉల్లంఘించిన వేరే గ్రామం వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తీర్మానించినట్లు అందరికీ తెలియజేస్తున్నామని అన్నారు ఇది మా కోసం కాదు పిల్లల భవిష్యత్తు,ప్రతి కుటుంబం భవిష్యత్తు కోసమని అన్ని గ్రామాలు ప్రజలు దృష్టిలో పెట్టుకోవాలని సర్పంచ్ చిలుముల సతీష్ కోరారు.గ్రామంలో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని గ్రామసభ సూచించారు.ఈ తీర్మానంలో సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాలానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం

**బాలానగర్, ఆగస్టు 06 (జనంసాక్షి):** విద్యార్థుల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో బాలానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలానగర్ ఎస్ఐ నరేందర్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్‌లు ఎవరికీ చెప్పవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఎస్ఐ నరేందర్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్త ఎరువుల బుకింగ్ యాప్ నేటి నుంచి అందుబాటులో

### పేట మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ



**పెద్ద శంకరంపేట, ఆగస్టు 6(జనంసాక్షి):** రైతులకు అందుబాటులో ఉన్న ప్రస్తుతం వినియోగిస్తున్న ఫర్టిలైజర్ యాప్ స్థానంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఫ్రేమ్ వర్క్ ఫర్టిలైజర్ సెల్ యాప్ నేటి నుంచి అందుబాటులో రానుందని మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ తెలిపారు. ఈ యాప్ ద్వారా అన్ని ఎరువులు యాప్ ద్వారానే కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. తమ మొబైల్ ఫోన్లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకున్న తర్వాత తెలుగు ఇంగ్లీష్ కొన్ని తర్వాత జిల్లా ఎంచుకొని ఆధార్ లేదా ఫార్మర్ ఐడి నుండి ఓటిపి విధానంలో లాగిన్ కావాల్సి ఉంటుందన్నారు. ఆ సర్వే నెంబర్ రైతులు ఏ పంట పండిస్తున్నారు ఆ పంటలను ఎంచుకోవాలని, తర్వాత ఎరువులు అవసరం ఉంటుందో మనకు దానిలో కనిపిస్తుంది అన్నారు. క్యూఆర్ కోడ్ ని రైతులు ఎంచుకున్న ఎరువుల దుకాణానికి వెళ్లి చూపించిన ఎరువులు అనేది సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఏమైనా సందేహాలు వస్తే డీలర్ను గాని, వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా సంప్రదించగలరని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.

## సంఘం కార్యవర్గం ఖరారు



**పాపన్నపేట, ఆగస్టు 6 (జనంసాక్షి):** మండల కేంద్రం పాపన్నపేట మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఖరారైంది. సంఘం సభ్యులు అధ్యక్షుడిగా పోతేదారి మహిపాల్ ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సుంకరి కృష్ణ, కోశాధికారిగా టప్ప రాములు,ఉపాధ్యక్షులుగా ఆకుల రంగంపేట శ్రీనివాస్,సుంకరి హరీష్ లు ఉన్నారు. కాగా యువజన సంఘం అధ్యక్షుడిగా నాయికోటి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా ఆకుల అభిరామ్,ఉపాధ్యక్షులుగా సుంకరి సతీష్,అజయ్ తో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .

## నూతన ఎరువుల విక్రయ విధానం రేపటి నుంచి అమలు

- అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయాలు కొత్త డిజిటల్ విధానంలోనే
- రైతులు అపోహలకు గురికావద్దు - అవసరమైన మేరకే ఎరువులు కొనుగోలు చేయాలి



**మెదక్ బ్యూరో, ఆగస్టు 6 (జనంసాక్షి):** రాష్ట్రంలో సబ్సిడీ ఎరువుల విక్రయానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన డిజిటల్ విధానం శుక్రవారం నుంచి అమల్లోకి రానుందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ఇప్పటి వరకు అమలులో ఉన్న పాత విధానం గురువారం సాయంత్రం వరకు మాత్రమే కొనసాగుతుందని, ఇకపై యూరియా, డీఏపీ, ఎంఓపీ, మిశ్రమ ఎరువులు సహా అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయాలు కొత్త డిజిటల్ విధానం ద్వారానే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రైతులు తమ మొబైల్ నంబరుతో నమోదు చేసుకుని, సాగు వివరాలు నమోదు చేసిన అనంతరం ప్రత్యేక సంకేత చిత్రాన్ని పొందుతారు. దానిని ఎరువుల విక్రయ కేంద్రంలో చూపించి సులభంగా ఎరువులు పొందవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్‌కు అడ్డుకట్ట పడుతుందని పేర్కొన్నారు.

కొత్త విధానంపై సందేహాలు ఉంటే తమ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు. జిల్లాలో రైతుల అవసరాలకు తగిన విధంగా సుమారు రెండు వేల ఎనిమిది వందల నలభై ఆరు మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అవసరమైన మేరకే ఎరువులు కొనుగోలు చేసి వినియోగించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణ పనులను పర్యవేక్షించిన మంత్రి పొన్నం



**కోహెడ, ఆగస్టు 07(జనంసాక్షి):** మండలంలోని తంగళ్ళపల్లి శివారులో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులు మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం పరిశీలించారు. బ్లాక్ ల వారిగా జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. మూడు షిఫ్ట్ ల వారిగా పనులు వేగంగా కొనసాగుతున్న వచ్చే విద్యా సంవత్సరం లోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే వన మహోత్సవంలో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పరిసరాల్లో మంత్రి మొక్కలు నాటారు. అంతకు ముందు వ్యవసాయ మార్కెట్ సముదాయం లో అదనపు షెడ్ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. మొక్కలు నాటారు. అలాగే మండల కేంద్రం లో సైతం మొక్కలు నాటారు. అనంతరం ధర్మసాగర్ పల్లి గ్రామములో నూతన గ్రామ పంచాయతీ భవనమును ప్రారంభించారు.

అనంతరం మంత్రి స్కూల్ ఆవరణలో మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తుందని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో కోహెడ మండలం తంగళ్ళ పల్లి లో 30 ఎకరాల్లో నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. వచ్చే విద్యా సంవత్సరంలో ఇక్కడ స్కూల్ భవనాలు పూర్తి చేసి హాస్టల్ వసతులతో సహా తరగతులు ప్రారంభిస్తామని మంత్రి అన్నారు. అన్ని క్రీడా పరమైన,ఇతర సౌకర్యాలతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ స్కూల్ భవన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,సంక్షేమ శాఖ మంత్రులుగా మేము ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు కలగజేయాలని ఇందులో చదువుకున్న పిల్లలు తెలంగాణ భావి తరాలకు ఉపయోగపడాలని అన్నారు. ఈ స్కూల్ లు ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమాలలో వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శెట్టి సుధాకర్, సర్పంచ్ లు పండుగ శ్రీకాంత్, కరివేద చంద్రా రెడ్డి, బందెల సుజాత, సంపత్ వివిధ గ్రామాల సర్పంచ్ లు అలాగే జిల్లా నాయకులు, మండల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**కేటీదొడ్డి, ఆగస్టు 6 (జనంసాక్షి):** తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గురువారం కేటీదొడ్డి మండలంలోని కుచినెర్ల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి విజయ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



**నవాబుపేట్, ఆగస్టు 6 (జనంసాక్షి):** తెలంగాణ సిద్ధాంతకర్త, ఆత్మగౌరవ ప్రతీక, తెలంగాణ పితామహుడు ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి. ఈ మహనీయుని మహా జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఉద్యమ స్ఫూర్తి వెల్లివిరిసింది. ముఖ్యంగా 42కు పైగా గ్రామాల్లో ప్రజలు, యువకులు, మరియు ఉద్యమకారులు స్వచ్ఛందంగా పాల్గొని జయశంకర్ సార్‌కు ఘన నివాళులర్పించారు.



**కల్వకుర్తి,ఆగస్టు06,(జనంసాక్షి):** తెలంగాణ సిద్ధాంతకర్త,ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలనుకల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



**మహమ్మదాబాద్,ఆగస్టు 06(జనంసాక్షి):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని,నంచర్ల గ్రామ ఉపసర్పంచ్ సుమిత్ర లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని, గురువారం నంచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.




**పెబ్బేరు ఆగస్టు 6 (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పెబ్బేరు మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.



**అడ్డాకుల, ఆగస్టు 6 (జనంసాక్షి):** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త, ఆర్థిక శాస్త్రవేత్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ గారి 92వ జయంతి సందర్భంగా ఈరోజు మండల వనరుల కేంద్రం (MRC), అడ్డాకల్లో ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల విద్యాధికారి (MEO) శ్రీ వి. ప్రకాష్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

### ప్రొ. జయశంకర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం జిల్లా ఎస్పీ సునిత రెడ్డి



**వనపర్తి బ్యూరో, ఆగస్టు 6 (జనంసాక్షి):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతిని పురస్కరించుకుని గురువారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సిద్ధాంతపరమైన పునాది వేసిన మహోన్నత వ్యక్తి ప్రొ. జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ సాధన కోసం ఆయన జీవితాంతం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, సేవాభావం, నిజాయితీ, ప్రజా సంక్షేమం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, డీఎస్పీ గిరిబాబు, ఏఓ సునంద, సీఐలు సుగంధ రత్నం, అశోక్ కుమార్, ఆర్ఐ శ్రీనివాస్, ఆర్ఎస్ఐ వినోద్‌తో పాటు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళి.. కలెక్టరేట్‌లో జయంతి వేడుకలు

- ప్రత్యేక తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్: కలెక్టర్ ఖుష్బూ గుప్తా





**మహబూబ్ నగర్ బ్యూరో అగస్ట్ 06 (జనంసాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని శాస్త్రీయంగా, చారిత్రకంగా దేశానికి చాటిచెప్పి, ఉద్యమానికి భావజాలాన్ని అందించిన గొప్ప విద్యావేత్త, మేధావి, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ఆచార్య జయశంకర్ చేసిన సేవలు, త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కలెక్టర్ అన్నారు. సమాజ అభ్యున్నతి, ప్రాంతీయ సమాన అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం ఆయన నిరంతరం పాటుపడ్డారని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా రెవెన్యూ అధికారి నిర్మలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

# ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా





**మహబూబ్‌నగర్ ప్రతినిధి ఆగస్టు 06(జనంసాక్షి):** గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేడుకల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా వారికి కేటాయించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. పరేడ్ గ్రౌండ్ లో త్రాగు నీరు,పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ ను ఆదేశించారు.జిల్లా ప్రగతి పై ముఖ్య అతిథి సందేశం ను తయారు చేయాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ని ఆదేశించారు. సమాచార శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఉద్యాన శాఖ వేదిక పూల అలంకరణ చేపట్టాలని సూచించారు

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా శాఖల శకటాలు,స్టాళ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులతో జాతీయ సమైక్యత,జాతీయ భావం ప్రతిబింబించేలా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా షామియానాలు,సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆర్.డి.ఓ ను ఆదేశించారు నిరంతర విద్యుత్ సరఫరా కు విద్యుత్ శాఖ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.. ప్రాంగణంలో అత్యవసర వైద్య సేవల కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.వివిధ శాఖలలో ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేయుటకు ఉత్తమ సేవలు అందించిన వారి పేర్లు,వారు రెండు సంవత్సరాలుగా శాఖలో అందించిన సేవలు పేర్కొంటూ శాఖ నుండి ఇద్దరి పేర్లను ఈ నెల 10 వ తేదీ లోగా జిల్లా కలెక్టర్ కార్యాలయం కు అంద చేయాలని తెలిపారు.ఆర్‌డబి శాఖ బారి కేడింగ్ ఏర్పాట్లు చేయాలని, సూచించారు. వివిధ శాఖల ద్వారా లబ్ధిదారులకు అందించే సంక్షేమ ఫలాల పంపిణీకి సంబంధించిన జాబితాను సిద్ధం చేయాలని అన్నారు. .

వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను ప్రారంభం నుంచి ముగింపు వరకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయ్యేలా చూడాలని ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ, డిఆర్ఓ నిర్మల, ఆర్.డి.ఓ నవీన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి.. రైతులకు నర్మద సూచన



**తెలకపల్లి, ఆగస్టు 6 ఆగస్టు 06(జనంసాక్షి):** మండలంలోని పట్టా రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసి యూనిక్ ఐడీ పొందాలని మండల వ్యవసాయ అధికారి పి. నర్మద గురువారం సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ నుంచి కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకురానున్న సెంట్రల్ ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియాతో పాటు ఇతర ఎరువులను కూడా యూనిక్ ఐడీ కలిగిన రైతులు మాత్రమే బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా కూరగాయల సాగు, తక్కువ కాల పరిమితి గల పప్పుధాన్యాలు, ఉద్యాన పంటల సాగు, పంట మార్పిడి విధానాన్ని అనుసరించడం ద్వారా భూసారం మెరుగుపడటంతో పాటు ఎల్‌నినో వాతావరణ పరిస్థితులను తట్టుకుని నష్టాలను తగ్గించుకోవచ్చని వివరించారు. కూరగాయల సాగు చేపట్టే రైతులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎకరానికి రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ప్రోత్సాహక నగదు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కందుల విత్తనాలు 10 క్వింటాళ్లు, మినుముల విత్తనాలు 20 క్వింటాళ్లు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి గల రైతులు తమ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి సబ్సిడీ విత్తనాలను పొందాలని సూచించారు. అనంతరం ప్రత్యామ్నాయ పంటల సాగు, ఫార్మర్ రిజిస్ట్రీ, సబ్సిడీ విత్తనాల వినియోగంపై అవగాహన కల్పించే కరపత్రాలను మండలంలోని అన్ని గ్రామాల రైతులకు పంపిణీ చేశారు.

# పోల్కేపాడు జెడ్పీహెచ్ఎస్‌కు అదనపు తరగతి గదులు

- ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**గోపాలపేట, ఆగస్టు 6:(జనంసాక్షి):** గోపాలపేట మండలం పోల్కేపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హామీ ఇచ్చారు. గురువారం గ్రామ సర్పంచ్ వినతి మేరకు పాఠశాలను సందర్శించిన కలెక్టర్, ప్రస్తుతం ఉన్న మౌలిక వసతులు, తరగతి గదుల పరిస్థితి ని పరిశీలించారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల అవసరాన్ని గుర్తించిన కలెక్టర్, నిర్మాణానికి సంబం ధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి ఫైలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అనంతరం పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమైన కలెక్టర్, పాఠశాలలో అందుతున్న బోధన, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణతో చదివి పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రత్యేకంగా రూపొందించిన స్టడీ మెటీరియల్‌తో ప్రణాళికాబద్ధంగా బోధన చేపట్టి ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు.

అనంతరం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తిలక్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బంగారి, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గౌతపూర్ గ్రామ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు!



**బాలానగర్, ఆగస్టు 6 (జనంసాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లా, బాలానగర్ మండల పరిధిలో గల గౌతపూర్ గ్రామంలో నేడు తల్లిపాల వారోత్సవాలు నిర్వహణ. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాళ్ల ప్రకాష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి నరేష్, అంగన్వాడీ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ మనీ బాయ్, సావిత్రి, ఆశా రాజేశ్వరి, ఆయా లక్ష్మి, గ్రామంలోని గర్భిణీ స్త్రీలు చిన్నారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, చిన్నారులకు పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు కచ్చితంగా ఇవ్వాలని, ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప మరింకేవి చిన్నారులకు ఇవ్వకూడదని తల్లిపాలే ఔషధంగా పనిచేస్తాయని అన్నారు, గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు పాలు గుడ్లు కూరగాయలు పోషక విలువలు గల ఆహారాన్ని స్వీకరించాలని తెలియజేశారు. గ్రామ సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ,! గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యాన్ని క్షేమంగా చూసుకోవాలని ముఖ్యంగా శుభ్రమైన ఆహారము కూరగాయలు పాలు పండ్లు గుడ్లు , ప్రతిరోజు తీసుకోవాలని, శక్తినిచ్చే ఆహారాన్ని తీసుకుంటేనే మీ ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, చిన్నారులకు కూడా తల్లిపాల విలువలను ఆరోగ్య రహస్యాలను మంచి ఆహారం పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. ముఖ్యంగా ప్రస్తుతం వర్షాకాలంలో పరిశుభ్రత ముఖ్యం అపరిశుభ్రంగా ఉంటే అనారోగ్యాలు దరిచేరుతాయ, మీ ఇళ్లలో పరిశుభ్రతతో పాటు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రంగా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది అని తెలియజేశారు.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో పేట విద్యార్థుల ప్రతిభ

- మూడు బంగారు, ఒక వెండి పతకం



**నారాయణపేట జిల్లా బ్యూరో ఆగస్టు 6(జనంసాక్షి):** విశాఖపట్నం జిల్లా గాజు వాకలో ఆగస్టు 2న నిర్వహించిన 4వ జాతీయ స్థాయి డ్రాగన్ షోటోఖాన్ కరాటే-డో స్పోర్ట్స్ ఛాంపి యన్‌షిప్‌లో నారాయణ పేట జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మూడు బంగారు, ఒక వెండి పతకాలను సాధించి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో నిలబెట్టారు.పోటీల్లో అండర్-12 విభా గంలో ఆదిత్య ఫైట్ విభా గంలో బంగారు పతకం సాధించగా, అండర్-14 విభాగంలో టీ. సూర్య అన్విత్ ఫైట్ విభాగంలో బంగారు పతకం,ధనియాల్ కాటా విభాగంలో బంగారు పతకం కైవసం చేసుకున్నా రు. అండర్-18 విభాగంలో నరసప్ప ఫైట్ విభాగంలో వెండి పతకం సాధించారు.ఈ జాతీయ స్థాయి పోటీ ల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక,కేరళ, తమిళనా డు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొ ని ప్రతిభ కనబర్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కె. అంజన్ ప్రసాద్, ఎగ్జామినర్ సి. అంబ్రేష్ మాస్టర్, టోర్న మెంట్ ఇన్‌చార్జ్ మొహమ్మ ద్ సలీం, నారాయణపేట జిల్లా ప్రెసిడెంట్ అశోక్, ఉమ్మడి మండలాల ప్రెసిడెంట్ తాయప్ప, కరాటే మాస్టర్లు అనిల్ తదితరులు పాల్గొన్నారు